DATE: 11-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 36
పేజీలు - 08
వెల: రూ 5/-

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

బుధవారం 11 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ప్రముఖ సంతూర్ వాయిద్యకారుడు శివకుమార్ శర్మ మృతి
సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, ప్రముఖులు

5లో



జగిత్యాల జిల్లాలో దారుణం
ఎంపీవోపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తి

5లో



# కనిపిస్తే కాల్చివేత

## శ్రీలంక సర్కార్ సంచలన నిర్ణయం

## అల్లర్లకు పాల్పడే వారిపై కీలక ఆదేశాలు

**టెంపుల్‌ట్రీస్,మే10:** శ్రీలంకలో పరిస్థితి రోజు రోజుకీ దిగజారుతున్నట్లు కనిపిస్తోంది. ఉగ్ర నిరసనకారులను ఆపడానికి, హింసను అరికట్టడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అల్లర్లకు పాల్పడే వాళ్లు కన్పిస్తే కాల్చేయాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. శ్రీలంక ప్రజలు సంయమనం పాటించాలని . శాంతిని కాపాడాలని దేశ అధ్యక్షుడు గొటబాయ రాజపక్స విజ్ఞప్తి చేశారు. దేశంలోని వివిధ నగరాల్లో రక్తసిక్తమైన ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రుల, ఎంపీల ఇళ్లే టార్గెట్‌గా ఆందోళనకారులు దాడులు చేయడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక హింసలో ఇప్పటి వరకు ఏడుగురు మరణించారు. ఈ దాడుల్లో దాదాపు మూడొందల మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులను కూడా ఆందోళనకారులు విడిచి పెట్టడం లేదు. ఆందోళనకారులు జరిపిన తాజా దాడుల్లో పశ్చిమ ప్రావిన్స్‌కు చెందిన సీనియర్ డీఐజీ దేశబంధు టెన్నాకూన్ గాయపడ్డారు. ఆయనను వెంటాడి చితకబాదారు. ఆయన వాహనాన్ని ఆందోళనకారులు ధ్వంసం చేశారు. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ అమల్లో ఉన్నప్పటికీ దాన్ని ధిక్కరించి జనాలు నిరసనను కొనసాగిస్తున్నారు. ఈ కర్ఫ్యూ ఏడు గంటల వరకు

- మిగతా 2లో

## మాజీమంత్రి నారాయణ

# అరెస్ట్

**ఏపీకి తరలించిన సీఐడీ పోలీసులు**

హైదరాబాద్,మే10: మాజీ మంత్రి, నారాయణ విద్యాసంస్థల అధిపతి నారాయణను ఎపి సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. కొండాపూర్‌లోని ఆయన నివాసంలో ఏపీ సీఐడీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఏపీలో టెన్త్ ప్రశ్నాపత్రాల లీకేజ్ వ్యవహారంలో ఆయనను పోలీసులు అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. గత 4 రోజులుగా ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి నారాయణ అజ్ఞాతంలో ఉన్నారు. ఇదిలా ఉంటే, చిత్తూరు జిల్లాలో నారాయణ స్కూల్ నుంచి టెన్త్ పేపర్లు లీకైన సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఇప్పటికే వైస్ ప్రిన్సిపల్ గిరిధర్‌తో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చిన సీఐడీ అధికారులు కొండాపూర్‌లోని నివాసంలో నారాయణను అదుపులోకి

- మిగతా 2లో



- టెన్త్ లీకేజ్ వ్యవహారంలో అరెస్ట్ చేసిన పోలీసులు
- అడ్మిషన్లు పెంచుకునే ప్రయత్నం
- ఓ పక్కా ప్లాన్ మేరకు పరీక్షల్లో కాపీయింగ్
- చైలన్ లింక్‌లో ఎవరెక్కడ పరీక్ష రాయాలో నిర్ణయం
- నారాయణ అరెస్ట్.. లీకేజీలపై ఎస్పీ రిశాంత్ వివరణ
- టెన్త్ లీకేజీలన్నీ వైకాపా వైఫల్యాలే
- అది కప్పిపుచ్చుకోవడానికే నారాయణ అరెస్ట్
- తీవ్రంగా స్పందించిన తెలుగుదేశం అధినేత బాబు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పార్టీ నేతలు



# తుఫాన్‌గా మారిన అసని

## గంటకు 75 కిమీ వేగంతో గాలులు

- దిశ మార్చుకున్న అసని తుఫాన్
- మచిలీపట్నం వైపు దూసుకొస్తోందన్న వాతావరణశాఖ
- కోస్తాంధ్ర, తమిళనాడుల్లో భారీ వర్షాలు

విశాఖపట్టణం,మే10: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారింది. ఇది గంటకు 75 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉండడంతో పాటు మరింత బలంగా మారే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. దీనికి సైక్లోన్ అసని అని పేరు పెట్టారు. ఈ తుపానుకు శ్రీలంక పేరుని సూచించింది. సింహళ భాషలో దీని అర్థం 'కోపం'. హుద్‌హుద్.. తిత్లీ.. పెథాయ్.. పేర్లు వేరైనా ఇవన్నీ మన రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన తుపానులు. తాజాగా ఇప్పుడేమో అసని తుపాను.

వాతావరణ కేంద్రాల నుంచి వెలువడే సమాచారం ఎలాంటి గందరగోళం లేకుండా ప్రజలకు సవ్యంగా చేరేందుకే తుపానులకు పేర్లు పెట్టడం ఆనవాయితీ. కనీసం 61 కి.మీ. వేగం గాలులతో కూడిన తుపాను సంభవించినప్పుడే పేర్లు పెట్టడం సంప్రదాయంగా వస్తోంది. ఎందుకంటే ఒకే ప్రాంతంలో ఒకేసారి ఒకటి కన్నా ఎక్కువ తుపానులు

- మిగతా 2లో

## చంటిపిల్లల తల్లులకు రైల్వేశాఖ శుభవార్త

**ప్రయోగాత్మకంగా ఫోల్డబుల్ బెర్త్‌లు**



న్యూఢిల్లీ,మే10: చంటి పిల్లలు ఉన్న తల్లుల కోసం రైల్వేశాఖ సరికొత్త ఏర్పాటును ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టింది. అదే

- మిగతా 2లో

# పసలేని ఆరోపణలు..

## సోయి లేకుండా కేసీఆర్‌పై విమర్శలు

- కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టాడు
- మానేరుతో మా అనుబంధం పెనవేసుకుంది
- పూర్వీకుల భూములన్నీ మునకకు గురయ్యాయి
- భూసేకరణలో భూములు కోల్పోయాం
- నానమ్మ, అమ్మమ్మల జ్ఞాపకార్థం పాఠశాలల నిర్మాణం
- కోనాపూర్‌లో బడి నిర్మాణానికి కేటీఆర్ శంకుస్థాపన
- పేదలకు కానుకగా డబుల్ ఇళ్లు
- ఎక్కడా రూపాయిలంచం ఇవ్వకుండా ఇళ్ల అందచేత
- కోరుట్లపేటలో ఇళ్లను ప్రారంభించిన మంత్రి కేటీఆర్


కామారెడ్డి,మే10: తన నానమ్మ వెంకటమ్మ గ్రామమైన కోనాపూర్‌ను ఆదర్శంగా గ్రామంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కోనాపూర్ గ్రామానికి సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్, తాగునీటి కోసం 2 కిలోమీటర్ల పైపు లైన్, రెండు బస్ షెల్టర్లు, మినీ లైబ్రరీ, మినీ డెయిరీ, మహిళా మండలి భవనం, కొన్ని కుల సంఘాల భవనాలు, గ్రామపంచాయతీకి ప్రహరీ గోడ, పశువైద్య శాల, డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు దళితబంధు పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ అంశాలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే మంజూరు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. కోనాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. బీబీపేట్‌కు ఒక జూనియర్ కాలేజీని మంజూరు చేస్తామన్నారు.

నానమ్మ జ్ఞాపకార్థంగా రూ. రెండున్నర కోట్లతో నిర్మించబోయే స్కూల్ భవనానికి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..

- మిగతా 5లో



## ప్రజానాడి




## దేశద్రోహ చట్టం కేసులు

# నిలిపివేయండి

- తుది నిర్ణయం తీసుకునే వరకు చట్టప్రయోగం ఆపండి
- సెక్షన్ 124ఏ కింద కేసులు నమోదు కాకుండా రాష్ట్రాలను ఆదేశించండి
- కేంద్ర అఫిడవిట్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం సూచన



**న్యూఢిల్లీ,మే10:** దేశద్రోహ చట్టాన్ని పునఃపరిశీలిస్తామని కేంద్రం సోమవారం స్పష్టం చేసిన నేపథ్యంలో...దేశద్రోహం కేసులను తాత్కాలికంగా ఎందుకు నిలిపివేయకూడదో వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. సెక్షన్ 124ఏ ప్రకారం కేసులు నమోదు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించింది. ఈ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ ఎన్‌వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.. అప్పటివరకు కేసులు నిలిపివేత సాధ్యాసాధ్యాలపై ఆరా తీసింది. కేంద్రం తుది నిర్ణయం తీసుకునేలోపు పౌరుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. దేశద్రోహం చట్టం ప్రకారం చర్యలు తీసుకోకుండా చూడాలని పేర్కొంది. అదేసమయంలో, దేశద్రోహం చట్టంపై పునఃపరిశీలన ప్రక్రియను 3-4 నెలల్లోగా పూర్తి చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించింది. దేశద్రోహం చట్టం కింద నమోదైన పెండింగ్ కేసులపై కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ముందుకెళ్లాలని

- మిగతా 2లో



# కనిపిస్తే కాల్చివేత

మొదటిపేజీ తరువాయి..

అమల్లో ఉంటుందని అధికారులు ప్రకటించారు. అటు ట్రింకోమలి నేవల్ బేస్ దగ్గర నిరసనలు హోరెత్తాయి. ఈ నేవల్ బేస్‌లోనే మాజీ ప్రధాని మహింద రాజపక్స కుటుంబ సభ్యులు తలదాచుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. రాజపక్సను బయటకు పంపించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. మరో వైపు తెల్లవారుజామున మాజీ ప్రధాని మహింద రాజపక్స భారీ పోలీసు బందోబస్తు మధ్య తన నివాసం టెంపుల్ ట్రీస్ నుంచి బయటపడ్డారు. ఆయన ఇంట్లోకి దూసుకువచ్చేందుకు ప్రయత్నించిన నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు గాల్లో బాష్పవాయువు ప్రయోగించారు. కాగా తాజాగా ప్రధాని అధికారిక నివాసమైన టెంపుల్ ట్రీస్‌ను కూడా ఆందోళన కారులు ముట్టడించారు. బారికేడ్లను దాటుకుని భవనంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. కొందరు నిరసనకారులు భవనం కాంపౌండ్‌లోకి పెట్రోల్ బాంబులు కూడా విసిరి విధ్వంసం సృష్టించారు. ప్రధాని భద్రతాసిబ్బంది ఆందోళనకారులపై భాష్పవాయువు ప్రయోగించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం అత్యంత భద్రత నడుమ సైన్యం మహీంద, ఆయన కుటుంబసభ్యులను ట్రింకోమలిలోని నౌకాదళ స్థావరానికి తరలించినట్లు తెలుస్తోంది. కాగా ఈ నేవీ బేస్ శ్రీలంక రాజధాని కొలంబోకు 270 కిలోమీటర్ల దూరంలో ఉంది. కాగా ట్రింకోమలి నౌకాదళ స్థావరం వద్ద మహీంద, కొంత మంది కుటుంబసభ్యులు ఉన్నట్లు సమాచారం రాగానే నిరసనకారులు అక్కడకు చేరుకుని ఆందోళనలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇక మహీంద కుమారుడు నమల్ కుటుంబం కొలంబోను వీడి అజ్ఞాత ప్రాంతానికి వెళ్లినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి. రాజకీయ, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయిన ద్వీపదేశం శ్రీలంకకు భారత్ అండగా నిలుస్తోంది. తమ పొరుగుదేశంలో ప్రజాస్వామ్యం, స్థిరత్వాన్ని కొనసాగించేందుకు, ఆర్థిక పునరుద్ధరణకు పూర్తిగా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. అక్కడి ప్రభుత్వం దిగిపోవాలంటూ చేస్తోన్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఆ దేశం అట్టుడుకుతోంది. ఆ ఘర్షణలకు తలొగ్గి మహీంద రాజపక్స ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాలపై తాజాగా విదేశాంగ శాఖ స్పందించింది. 'సన్నిహిత, చారిత్రక సంబంధాలు కలిగిన పొరుగుదేశంగా శ్రీలంకకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుంది. ప్రజాస్వామ్యం, స్థిరత్వాన్ని కొనసాగించేందుకు, ఆర్థిక పునరుద్ధరణకు అండగా నిలుస్తుంది. మా నైబర్‌హుడ్ ఫస్ట్ విధానానికి అనుగుణంగా ఈ ఒక్క ఏడాదిలోనే 3.5 బిలియన్ల డాలర్ల సహాయాన్ని అందించింది. ఆర్థిక సంక్షోభం కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటోన్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ మొత్తాన్ని వెచ్చింది. అత్యవసర సామాగ్రి కొరతను తగ్గించేందుకు భారతీయులు ఆహారం, ఔషధాలు ఇచ్చారు' అంటూ విదేశాంగ శాఖ తెలిపింది.

# మాజీమంత్రి నారాయణ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

తీసుకుని విచారిస్తున్నారని విశ్వసనీయవర్గాల సమాచారం. నారాయణను ఆయన సొంతకారులోనే ఏపీకి తరలించినట్లు సమాచారం. నారాయణ వెంట ఆయన సతీమణి కూడా ఉన్నారు. మరోవైపు టోల్‌గేట్ దగ్గరికి పెద్ద ఎత్తున నారాయణ విద్యాసంస్థల సిబ్బంది చేరుకున్నారు. ఏపీలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమై నప్పట్నుంచీ లీకుల బెడద ఎక్కువైన సంగతి తెలిసిందే. అయితే ఈ లీకేజీ వ్యవహారంలో నారాయణ విద్యాసంస్థల పాత్ర కూడా ఉందని గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ఆరోపణలు, వార్తలు వస్తున్నాయి. ఆయన నారాయణ విద్యాసంస్థల చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలోనే నారాయణను అదుపులోకి తీసుకున్నారని వార్తలు గుప్పుమంటున్నాయి. మరోవైపు.. రాజధాని అసైన్డ్ భూముల కేసులో విషయంలోనూ గతంలో నారాయణకు సీఐడీ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో నెల్లూరులోని నారాయణ నివాసంలోనూ సీఐడీ సోదాలు చేసింది. అయితే ఇప్పుడు ఆయన్ను ఎందుకు, ఏ విషయంలో అదుపులోకి తీసుకున్నారు..? సీఐడీ అధికారులు ఎందుకు ఏపీ నుంచి హైదరాబాద్‌కు రావాల్సి వచ్చింది..? అనే విషయాలపై ఇంతవరకూ ఏ మాత్రం సమాచారం లేదు. అంతేకాదు.. అధికారులు సైతం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారే తప్ప ఏ సమాచారం మీడియాకు కూడా ఇవ్వలేదు. ఇదిలావుంటే తిరుపతిలోని నారాయణ ఎస్వీ బ్రాంచ్ నుంచి తెలుగు ప్రశ్నాపత్రం లీకైనట్లు పోలీసులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత ఉదయం 9:57 గంటలకు వాట్సాప్‌లో తెలుగు పేపర్ వైరల్ అయింది. నారాయణ విద్యాసంస్థలో పని చేస్తున్న గిరిధర్ వాట్సాప్ నుంచి తెలుగు ప్రశ్నాపత్రం లీకైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో ఇప్పటికీ గిరిధర్‌తో పాటు మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో భాగంగా నారాయణ విద్యా సంస్థల చైర్మన్ నారాయణను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఎస్పీ మీడియాకు వివరించారు. "ఉదయం నారాయణ విద్యాసంస్థల చైర్మన్



నారాయణను అదుపులోకి తీసుకున్నాం. గత నెల 27న పదో తరగతి తెలుగు ప్రశ్న పత్రం వాట్సాప్ గ్రూపులో సర్క్యులేట్ అయిందని డీఈవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. ఈ కేసుకు సంబంధించి ఏడుగురిని అరెస్టు చేశాం. విచారణలో భాగంగా నిందితులకు పోలీసు కస్టడీకి తీసుకున్నాం. దర్యాప్తులో భాగంగా లభించిన వివరాలు, సాంకేతిక ఆధారాలు, నిందితుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా సరైన విధానంలో నిబంధనల ప్రకారమే నారాయణను అదుపులోకి తీసుకున్నాం. ప్రవేశాల సంఖ్య పెంచుకోవడంలో భాగంగా పేపర్ లీక్ చేసినట్లు తెలుస్తోంది. ఇన్విజిలేటర్లు ఏఏ సెంటర్లల్లో ఎవరెవరు ఉంటారనే సమాచారాన్ని ముందుగానే సేకరించారు. వీరిలో ఎవరెవరిని లోబర్చుకోవచ్చో తెలుసుకున్నారు. వీరి దగ్గర చదివే విద్యార్థులను రెండు విభాగాలుగా




విభజించారు. బాగా చదివేవారు.. చదవని వారిగా విభజించారు. ఏఏ సెంటర్లలో ఈ పిల్లలున్నారో ముందుగా మాట్లాడుకున్న వారి ద్వారా ప్రశ్న పత్రం లీకేజీకి పాల్పడినట్లు తెలిసింది. పరీక్ష కేంద్రంలో ఉన్న ఒక ఉపాధ్యాయుడి ద్వారా ప్రశ్న పత్రాన్ని ఫొటో తీసి, వాటికి సమాధానాలు రాసి తిరిగి లోపలికి పంపించేందుకు ప్రయత్నించారు. గతంలో కూడా వీరు ఇలాంటి ప్రాక్టీస్‌కి పాల్పడినట్లు మా దర్యాప్తులో తేలింది. గత రెండేళ్లుగా కరోనా వల్ల పరీక్షలు నిర్వహించలేదు. ఈ ఏడాది మళ్లీ పరీక్షలు రావడం.. ఒత్తిడి ఎక్కువై మంచి మార్కులు తీసుకురావాలనే దురాలోచనతో ఈ మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. ప్రశ్న పత్రం తీసుకున్న తర్వాత వాటి కి రెడీ చేసి అటెండర్స్, వాటర్ బాయ్స్, ముందుగానే ప్రలోభాలకు గురైన ఉపాధ్యాయుల ద్వారా సమాధానాలు లోపలికి పంపించేలా గతంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. అదే ప్రక్రియను ఈసారి కూడా చేయబోయారు. ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా విషయం బయటకు వచ్చింది. దర్యాప్తులో భాగంగా మరిన్ని విద్యాసంస్థల పేర్లు కూడా వెలుగులోకి వచ్చాయి. అయితే పట్టుబడిన నిందితుల గత చరిత్రను పరిశీలిస్తే వీరంతా గతంలో నారాయణ విద్యాసంస్థల్లో పనిచేసినట్లు గుర్తించాం. 2008 నుంచి నారాయణ విద్యాసంస్థల్లో పనిచేసి 2014, 2015లో బయటకు వచ్చి వేర్వేరు విద్యా సంస్థల్లో పనిచేస్తున్నట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి మిగతా విద్యా సంస్థల పాత్రపై కూడా దర్యాప్తు చేస్తాం. విచారణలో ఉన్నందున ప్రస్తుతం ఈ కేసులో నారాయణ పాత్ర, వాంగ్మూలంలో వివరాలు ఇప్పుడు వెల్లడించలేం. నారాయణ సతీమణిని పోలీసులు అరెస్టు చేయలేదు. దర్యాప్తులో భాగంగా ఏడుగురిని అరెస్టు చేశాం. ఇవాళ నారాయణ విద్యాసంస్థల ఛైర్మన్ నారాయణను, తిరుపతిలోని విద్యాసంస్థల డీన్ బాలగంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నాం. వీరిని న్యాయస్థానంలో హాజరుపరిచి తదుపరి విచారణ కొనసాగిస్తాం" అని ఎస్పీ వెల్లడించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వం నానా తంటాలు పడుతోందని టిడిపి మండిపడింది. ఇదంతా ఓ కుట్రప్రకారం సాగుతోందన్నారు. వైకాపా తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు టిడిపి నేతలను టార్గెట్చేస్తోందని, అందులో భాగంగాను మాజీ మంత్రి నారాయణను అరెస్టు చేశారని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో విఫలమై అన్ని వర్గాల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న వైకాపా సర్కార్ జీర్ణించుకోలేక ఈ తరహా కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. నారాయణ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. మాస్ కాపీయింగ్, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నారాయణను ఎలా బాధ్యుడిని చేస్తారని నిలదీశారు. ముందస్తు నోటీసు ఇవ్వకుండా.. అధారాలు లేకుండా నేరుగా అరెస్టు చేయడం కక్షపూరిత చర్య కాదా అని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచీ జగన్. నారాయణను జైల్లో పెట్టాలనే ఉద్దేశంతో అక్రమ కేసులతో ప్రయత్నాలు చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. చేతగానితనాన్ని ఇతరులపైకి నెట్టేయడం.. చేసిన నేరాలు, అక్రమాలకు ఇతరులను బాధ్యులని చేయడం జగన్ అండ్ కో ట్రేడ్ మార్క్ అని.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకోవడంతో పాటు రాజకీయ కక్షసాధింపులో భాగంగానే మాజీ మంత్రి నారాయణను అరెస్టు చేశారని లోకేశ్ దుయ్యబట్టారు. సంబంధం లేని కేసులో నారాయణను అరెస్టు చేయడాన్ని లోకేశ్ తీవ్రంగా ఖండించారు. పదో తరగతి పేపర్ లీక్ ఘటనలపై మంత్రి బొత్స, సీఎం జగన్‌ల విరుద్ధ ప్రకటనలను ప్రజలంతా చూశారన్నారు. ఈ ఘటనల్లో అసలు సూత్రధారులైన వైకాపా నేతలను వదిలేసి.. తెదేపా నేతలను అరెస్ట్ చేయించి సీఎం సైకో ఆనందం పొందొచ్చు కానీ.. పరీక్షలు రాసిన విద్యార్థులకు ఎలాంటి మేలూ జరగదని లోకేశ్ అన్నారు. ప్రశ్నాపత్నాల లీకేజీ ఎక్కడా జరగలేదని స్వయంగా విద్యాశాఖ మంత్రి చెబుతుంటే.. మాజీ మంత్రి నారాయణను ఎలా అరెస్ట్ చేస్తారని తెదేపా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నిలదీశారు. రాజకీయ కుట్రలో భాగంగానే నారాయణను అరెస్ట్ చేశారని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో విఫలమై.. ఆ నెపాన్ని నారాయణపై నెట్టారని మండిపడ్డారు. అక్రమ అరెస్టుల పట్ల భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రోజురోజుకూ జగన్ రెడ్డిపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ మళ్లింపు రాజకీయాలని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. మాజీ మంత్రి నారాయణ అరెస్టుపై తెదేపా నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. నారాయణ విద్యా సంస్థలంటే అంత ఆషామాషీగా ఉందా? అని ప్రశ్నించారు. 6 లక్షల మందికిపైగా విద్యార్థులు, 60 వేల మంది ఉద్యోగులతో దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో నారాయణ విద్యాసంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం విద్యాసంస్థల బాధ్యతను నారాయణ పిల్లలు చూసుకుంటున్నారని.. రాజకీయాల్లోకి వచ్చాక విద్యాసంస్థల బాధ్యతను ఆయన పూర్తిగా వదిలేశారని సోమిరెడ్డి పేర్కొన్నారు. నారాయణ విద్యా సంస్థల్లో ఎవరైనా తప్పు చేస్తే ఛైర్మన్‌ను అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. విద్యాశాఖలో లీకేజీపై ఆ శాఖ మంత్రిని కూడా అరెస్టు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కక్షపూరిత రాజకీయాలకు ఇప్పటికైనా వైకాపా స్వస్తి పలకాలని సోమిరెడ్డి హితవు పలికారు. వైకాపా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. తప్పుడు కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. నారాయణ అరెస్టును తెదేపా నేతలు కళా వెంకట్రావు, ప్రత్తిపాటి పుల్లారావు సైతం ఖండించారు.

# తుఫాన్‌గా మారిన అసని

మొదటిపేజీ తరువాయి..

సంభవిస్తే వాటి మధ్య తేడా, ప్రభావాల్ని గుర్తించేందుకు ఈ పేర్లు ఉపయోగపడతాయి. ఆగ్నేయాసియాలో దేశాలే తుపానులకు పేర్లు పెడుతున్నాయి. ఉదాహరణకు 'తిత్లీ' పేరును పాకిస్థాన్ సూచించింది. హిందూ మహా సముద్ర తీర ప్రాంతంలోని 8 దేశాలైన బంగ్లాదేశ్, ఇండియా, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్ పేర్లలోని మొదటి ఆంగ్ల అక్షరాల జాబితా ఆధారంగా తుపాన్లకు పేర్లు పెట్టారు. 2018లో ఈ ప్యానెల్‌లో ఇరాన్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యెమెన్ చేరాయి. దీంతో ఈ దేశాల సంఖ్య 13కు చేరుకుంది. ఉచ్చరించడానికి సులువుగా, ఎనిమిది అక్షరాల లోపే పేర్లు ఉండాలి. ఎవరి భావోద్వేగాలు, విశ్వాసాలను దెబ్బతీయకూడదు. అయితే, 'అసని' తుఫాన్ దిశ మార్చుకున్నట్టు దిశగా కదులుతూ ఉత్తరాంధ్ర మరియు ఒడిశా తీరాలకు దూరంగా వాయువ్య బంగాళాఖాతంలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు.. తదుపరి 12గంటల్లో క్రమంగా తీవ్రతుఫాన్ నుంచి తుఫాన్‌గా బలహీనపడే అవకాశం ఉంది. రాత్రి నుంచి ఉమ్మడి కోస్తాంధ్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీవర్షాలు పడే అవకాశం ఉందని చెబుతోంది ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.. రేపు ఉత్తరాంధ్రలో వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీవర్షాలు, ఒకటి రెండు చోట్ల అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. కోస్తాంధ్ర తీరం వెంబడి గంటకు 75-95 కిమీ వేగంతో ఈదురగాలులు వీస్తాయని.. సహాయక చర్యలకు బృందాలు సిద్ధంగా ఉన్నాయని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తుఫాన్ నేపథ్యంలో




వాతావరణశాఖ తెలిపింది.. బుధవారం సాయంత్రంలోగా తీరం దాటే అవకాశం ఉందని.. మచిలీపట్నం దగ్గర తుఫాన్ తీరం దాటే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు. ఇక, దీనిపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. బంగాళాఖాతంలో 'అసని' తీవ్రతుఫాన్ కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో గంటకు 25 కిలోమీటర్ల వేగంతో పశ్చిమవాయువ్య దిశగా కదులు తుందని.. ప్రస్తుతం కాకినాడకు 210 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 310 కిలోమీటర్లు, గోపాలపూర్ కు 530 కిలోమీటర్లు, పూరీకి 630 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైంది ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.. ఇది వాయువ్య దిశగా పయనించి రేపు ఉదయంకు కాకినాడ -విశాఖపట్నం తీరాలకు దగ్గరగా చేరుకునే అవకాశం ఉందని.. అనంతరం దిశ మార్చుకుని ఉత్తర-ఈశాన్య కోస్తాంధ్ర జిల్లా యాత్రాంగాలని అప్రమత్తం చేసింది విపత్తుల సంస్థ.. సముద్రం అలజడిగా ఉండటంతో గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల సంస్థ డైరెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ఇకపోతే అసని తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాజధాని చెన్నైలో భారీ వర్షాలు కురవడంతో రోడ్లను వరద నీరు ముంచెత్తింది. అలాగే కోయంబేడు, అన్నానగర్, చూలైమేడు, నుంగంబాక్కం సహా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆలందూరు, మడిపాక్కం, పూనమల్లె, మధురవాయల్, మీనంబాక్కం తదితర శివారు ప్రాంతాల్లోనే భారీ వర్షాపాతం నమోదైంది. రాబోయే 48 గంటలు ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## దేశద్రోహ చట్టం కేసులు
# నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి..

యోచిస్తోందనే విషయాన్ని వివరించాలని కోరింది. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి బుధవారం స్పందన సమర్పించనున్నట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. కేంద్రం తరపున విచారణకు హాజరైన ఆయన.. కేసుల నమోదు తాత్కాలికంగా నిలిపివేయడంపై చర్చిస్తామని చెప్పారు. అనంతరం విచారణ బుధవారానికి వాయిదా పడింది. రాజద్రోహం చట్టంపై పునరాలోచన చేస్తామని సర్వోన్నత న్యాయస్థానానికి కేంద్రం సోమవారం తెలియజేసింది. అంతకుముందు అఫిడవిట్‌లో చట్టాన్ని సమర్థించిన కేంద్రం.. అనూహ్యంగా యూటర్న్ తీసుకుంది. ఈ కేసులపై సుప్రీంకోర్టు విచారణ చేపడుతున్న నేపథ్యంలో.. కేంద్రం తన స్పందన తెలియజేసింది. పునఃపరిశీలన ప్రక్రియ ముగిసేవరకు వ్యాజ్యాలపై విచారణ చేపట్టవద్దని అఫిడవిట్‌లో పేర్కొంది. 'వలసపాలకుల నాటి రాజద్రోహం చట్టం చెల్లుబాటును ప్రశ్నిస్తూ దాఖలైన వ్యాజ్యాలను విస్తృత ధర్మాసనానికి నివేదించాలా? లేదా?' అన్న అంశంపై ఈ నెల 10న వాదనలు వింటామని ఇటీవల వెల్లడించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం.. ఈ అంశంపై తన స్పందన తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అఫిడవిట్లు దాఖలు చేసింది. దీనిపై సుప్రీంకోర్టు మంగళవారం నిర్ణయం



తీసుకోనుంది. భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 124ఏ యథేచ్ఛగా దుర్వినియోగమవుతోందని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతున్న తరుణంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి 24 గంటల గడువు ఇచ్చింది. ఈ వివాదాస్పద సెక్షన్‌ను సమీక్షించాలని ప్రభుత్వం ప్రతిపాదించడంతో, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రస్తుతం నమోదైన రాజద్రోహం కేసులపై తదుపరి చర్యలను తాత్కాలికంగా నిలిపేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేయాలని భావిస్తోందా లేదా తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంగళవారం ఆదేశించింది. బుధవారం నాటికి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజద్రోహం చట్టాన్ని పునఃపరిశీలించేంత వరకు విచారణను వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. చట్టాన్ని పునఃపరిశీలించేందుకు ఎంత కాలం పడుతుందని, దీని దుర్వినియోగాన్ని ప్రభుత్వం ఏ విధంగా పరిష్కరిస్తుందని కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హనుమాన్ చాలీసాను పఠించడం కూడా ఇటువంటి కేసులకు దారి తీస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాన్ని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఈ చట్టం దుర్వినియోగ మవుతోందని అఫిడవిట్లోనే చెప్తున్నారని పేర్కొంది. దీనిని ఎలా ఎదుర్కొంటారని ప్రశ్నించింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణం రాజు, మహారాష్ట్రలోని అమరావతి ఎంపీ నవనీత్ రాణా, ఆమె భర్త రవి రాణా వంటివారిపై ఈ సెక్షన్ ప్రకారం రాజద్రోహం కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఇదే సెక్షన్ ప్రకారం హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన పాత్రికేయుడు వినోద్ దువాపై నమోదైన కేసును సుప్రీంకోర్టు రద్దు చేసింది.

## చంటిపిల్లల తల్లులకు
# రైల్వేశాఖ శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఫోల్డబుల్ 'బేబీ బెర్త్'. చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన చిన్నపాటి పడక ఇది. లోయర్ బెర్త్ కు అటాచ్ అయ్యి ఉంటుంది. ట్రైన్ లో ప్రయాణించే సమయంలో చిన్న పిల్లలు ఉన్న తల్లులు ఈ బెర్త్ పై తమ చిన్నారులను పడుకోబెట్టుకోవచ్చు. సాధారణంగా అయితే.. ఒకే బెర్త్ పై తల్లీబిడ్డ సర్దుబాటు చేసుకోవాల్సి వచ్చినప్పుడు స్థలం సరిపడక, ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పుడు బేబీ బెర్త్ సాయంతో బుజ్జాయిలను తమ పక్కనే సురక్షితంగా పడుకోబెట్టుకోవచ్చు. ప్రయాణం చేస్తున్న సమయంలో తల్లులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ట్రైన్ లో ప్రత్యేక ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా బేబీ బెర్త్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాతృదినోత్సవం సందర్భంగా ఉత్తర రైల్వే డివిజన్ అధికారులు ఈ కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఢిల్లీ డివిజన్ల సమన్వయంతో లక్నో మెయిల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లోని త్రీ టైర్ బీ4 కోచ్ లో ఈ బెర్త్ లను ÷ల్గ÷లెట్ ప్రాజెక్టు గా ఏర్పాటు చేశారు. ఇక్కడ ఫలితాలు బాగుంటే ఆ తర్వాత ఇతర రైళ్లలోకి, ఇతర డివిజన్లలోకి విస్తరించే అవకాశం ఉంది. బేబీ బెర్త్ అవసరం లేనప్పుడు దీన్ని లోయర్ బెర్త్ కిందకు మడతపెట్టొచ్చు అని రైల్వేశాఖ అధికారులు చెప్పారు. 770 మి.మీల పొడవు, 255 మి.మీల వెడల్పు, 76.2 మి.మీల ఎత్తు కలిగిన ఈ బేబీ బెర్త్ కు చిన్నారులను సురక్షితంగా పట్టి ఉంచడానికి పట్టీలు కూడా ఉన్నాయని చెప్పారు. భారతీయ రైళ్లలో పెద్ద సంఖ్యలో బాలింతలు, చంటి పిల్లలు ఉన్న తల్లలు ప్రయాణిస్తున్నారు. వీరి కోసం ప్రత్యేక ఏర్పాట్లు లేకపోవడంతో తల్లిబిడ??డలు ఒకే బెర్త్‌పై పడుకోవాల్సి వస్తోంది. రైళ్లలో ఎన్నో కొత్త సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినా ఈ సమస్యకు ఇన్నాళ్లు పరిష్కారం చూపలేకపోయారు. అయితే తొలిసారిగా నార్నర్ రైల్వే ఇంజనీర్లు బేబీ బెర్త్ కాన్సెప్టుతో ముందుకు వచ్చారు.





ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్, దబ్బా, వర్షకొండ లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ మాహేశ్వర్. సెంటర్ ఇంచార్జ్ లను తొందరగా కొనుగోళ్ళు పూర్తి చేయాలని సూచించారు. వెంట ఆర్ఐ భూమేశ్, విఆర్ఓ లు విజయ్, మోహన్, విఆర్ఎ గజేందర్, ప్రేమ్ కుమార్, సెంటర్ ఇంచార్జ్ లు ఉన్నారు.



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎంఎల్సి జీవన్ రెడ్డి. వారిని శేషవస్త్ర ప్రసాదంతో సత్కరించిన దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మన్ కుమార్, అర్చకులు మరియు సిబ్బంది

కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని ఇటీవలే ట్రాక్టర్ కింద పడి చనిపోయిన బోడ కిషోర్ (కిట్టు) కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, మరియు



టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్. వారి వెంట వార్డు మెంబెర్ బోడ రాజశేఖర్, బోడ ఆంజనేయులు, వినోద్ తదితరులున్నారు.

## మద్ది రాంచందర్ వర్ధంతి వేడుక

**ఇచ్చోడ మే 10 (ప్రజామంటలు):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రములో, స్థానిక కుమ్రం భీం భవన్ లో ఆదివాసీ నాయక్ పోడ్ స్వాతంత్ర్య సమర యోధుడు వన్నెల ఏళ్ళన్న జయంతి మరియు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆదివాసీ నాయక్




పోడ్ సేవా సంఘం వ్యవస్థాపకుడు మద్ది రాంచందర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ డి.యస్.పి. సెడ్మాకి గోద్రు, మరియు ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త కొడప కోసురావు, రాష్ట్ర నాయక్ పోడ్ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు కృష్ణ, ఆదివాసీ నాయక్ పోడ్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగెం ఈశ్వర్, ఉపాధ్యక్షులు జనగ భీముడు, కార్యదర్శి పడిగెల లక్ష్మన్, ఇచ్చోడ డివిజన్ అధ్యక్షుడు పుట్ట శేఖర్, కార్యదర్శి భుమేష్, మంగారపు ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.



ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా 14 వ తేదీ న తుక్కుగుడా లో జరిగే భారీ బహిరంగ సభకు జన సమీకరణ కోసం ధర్మపురిలో సమావేశమైన మండల పట్టణ ఇంచార్జి లు గాజుల మల్లేశం, కొమ్ము రాంబాబు, మండల పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారాం, బెజ్జరాపు లవన్, ఎంపీటీసీ ఆకుబత్తీని తిరుపతి, పిల్లి శ్రీనివాస్, రాందేని బాపు, నరెడ్ల శంకర్.

## బిజెపి సెంట్రల్ జోన్ నూతన నియామకాలు

**కరీంనగర్ మే 10 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణ సెంట్రల్ జోన్ అధ్యక్షులు, 48 వ డివిజన్ కార్పొరేటర్ దుర్శేటి అనూప్ కుమార్, జోన్ ఇంచార్జి కరుణాకర్,



ప్రధాన కార్యదర్శి తణుకు సాయి కృష్ణ సమక్షంలో నూతన కమిటీలు ప్రకటించారు. సెంట్రల్ జోన్ ఓబిసి మోర్చా అధ్యక్షులుగా కళికోట మోహన్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా ఎండి సుభాన్, సోషల్ మీడియా కన్వీనర్గా సాయినాథ్, జోన్ కార్యదర్శిగా కామారం శశికుమార్, హెల్త్ కన్వీనర్గా చుంచు పార్థసారధి, వర్తక వాణిజ్య సెల్ కన్వీనర్గా సుద్దాల వెంకటేష్ ను నియమించారు.

## వినియోగదారుల సమస్యలని పరిష్కరిస్తాం

### సిజి ఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య



**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ జగిత్యాల సబ్ డివిజన్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జగిత్యాలలో విద్యుత్ కార్యాలయంలో నిర్వహించారు. వివిధ సమస్యలు ఉన్నా పలువురు కార్యక్రమానికి రాగ వాటిని విద్యుత్ అధికారులు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా సిజిఆర్ ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య మాట్లాడుతూ కొత్త విద్యుత్ కనెక్షన్లు తొందరగా మంజూరు చేయాలని అధికారులను కోరారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు పరిష్కార వేదిక ఉపయోగపడుతుందని ప్రతి వినియోగ దారుడు విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక లో సంప్రదించవచ్చన్నారు. వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ మెంబర్ అశోక్, ఫైనాన్స్ మెంబర్ కిషన్, ఫోర్త్ మెంబర్ భూమరెడ్డి, డిఈ హరిక్రిష్ణ, ఎస్ఏవో శ్రీనివాస్, ఏవో శంకర్, ఎడిఈ జవాహర్ లాల్ నాయక్, ఏఈ లు అశోక్, రహీం, సత్య నారాయణ, సుందర్, ప్రసాద్, సబ్ ఇంజనీర్లు శ్రీనివాస్, రంజిత్, దయాకర్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయపార్టీలతోనే దళితుల బతుకులు ఆగం

### మాల మహానాడు జగిత్యాల జిల్లా అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జిల్లా పట్టణంలోని స్థానిక తహసిల్ చౌరస్తాలో స్వర్గీయ పి.వి. రావు 73 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మాల మహానాడు కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి మాట్లాడుతూ పివి రావు 1949 ఐదో నెల పదో తారీకు నాడు జన్మించాడని పివి రావు జీవితం 56 సంవత్సరంలో ముగిసిందని 56 సంవత్సరాల జీవితంలో 1998లో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విషపూరితమైన ఆలోచనతో కుట్రతో దళితులందరూ ఒక్కటై రాజ్యాధికారం పొందే దిశగా ఒకటి అవుతున్నారని మా సోదరుడు అయిన మందకృష్ణ మాదిగ ను రహస్య చర్చలు జరిపి మాల మాదిగలు ఒకటి గా ఉంటే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ మనసులో విష బీజం నాటిన చంద్రబాబు నాయుడు అప్పటి వరకు ఒకటే ఆలోచన ఒక తాటి మీద ఉన్న సోదర భావంతో ఉన్నమాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టాడని అధికార అహంకారంతో చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి హైకోర్టు తీర్పు తో ఏ,బి,సి,డి లు గా వర్గీకరించారన్నారు. ఇదెక్కడి అన్యాయం అని దీనివల్ల తన మాల బిడ్డలకు అన్యాయం జరుగుతుందని కలతచెందిన స్వర్గీయ పివి రావు తరువాత సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. నిజానిజాలను పరిశీలించి సుప్రీంకోర్టు హైకోర్టు ఆర్టికల్ 14, 15, 16 ద్వారా దళితులను విడదీయ రాదని సుప్రీం కోర్టు నవంబర్ 07, 2004 లో వర్గీకరణను కొట్టివేయడం జరిగింది. దళిత బిడ్డలారా ఇప్పటికైనా ఆలోచించి అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మనం విడిపోవడం వలన మనకు అన్యాయం జరుగుతుందని రాజకీయ పార్టీలు టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఏదైనా రాజకీయ పార్టీలు కావచ్చు మనల్ని మన ఓట్లను వాడుకొని రాజకీయంగా ఎదగడానికి మనల్ని వాడుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అందరం కలిసి ఉండడం వల్లనే రాజ్యాధికారం సాధించవచ్చు అని జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీహరి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జాతీయ మరియు రాష్ట్ర నాయకులు బొల్లం విజయ్ కుమార్, కొప్పుల వెంకటరమణ, కంటే అంజయ్య, ఎరగోకుల కీర్తి కుమార్, తరాల మహేష్, జగిత్యాల మాల మహానాడు టౌన్ అధ్యక్షులు కలమండ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు సాధించిన కొడిమ్యాల మండలం
## సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**కొడిమ్యాల మే 10 (ప్రజామంటలు):** దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామాలు నిలుస్తున్నాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంగళవారం జాతీయ అవార్డు సాధించిన కొడిమ్యాల మండలం ప్రజాప్రతినిధు లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మంత్రి జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు. ఆజాదీ కా



అమృత మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలం ప్రజా పరిషత్ కు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్వశక్తి కరణ్ అవార్డు అందించిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అవార్డుల అందించడానికి 10 గ్రామాలను ఎంపిక చేస్తే, 10 గ్రామాలు తెలంగాణలో ఉండటం సీఎం కేసీఆర్ నాయకత్వానికి ప్రతీకని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 11 గ్రామాలకు, 4 మండల ప్రజా పరిషత్ లకు,1 జిల్లా ప్రజా పరిషత్ అవార్డులు లభించాయి అని మంత్రి తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ తీసుకున్న పల్లె ప్రగతి కార్యక్రమం, నూతన పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సర్పంచులు ప్రజాప్రతినిధులు అధికారులు చేసిన కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తున్నాం అని మంత్రి అన్నారు. కొడిమ్యాల మండలం ప్రజా పరిషత్ స్ఫూర్తితో జిల్లాలోని ప్రతి గ్రామం మండలంలో అభివృద్ధి పనులు పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి రవి మాట్లాడుతూ.... రాష్ట్రంలో నాలుగు మండల ప్రజా పరిషత్ అవార్డులు సాధించాయి, అందులో కొడిమ్యాల మండలం ఒకటి కావడం గర్వకారణమని ఆయన అన్నారు. అవార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలను ఆయన అభినందించారు, భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తితో పని చేసి మరి ఎన్నో అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ మాట్లాడుతూ చొప్పదండి ప్రాంతంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయడం వల్ల అనేక అవార్డులు సాధిస్తామని అన్నారు. చొప్పదండి పోలీస్ స్టేషన్ కు 2 సార్లు జాతీయ అవార్డులు, పురపాలక సంఘానికి 3 సార్లు జాతీయ అవార్డులు, ప్రస్తుతం కొడిమ్యాల మండల ప్రజా పరిషత్ జాతీయ అవార్డు లభించడం గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం కొడిమ్యాల మండల ప్రజా పరిషత్ ఎంపీపీ స్వర్ణలత రాజ నరసింగ రావులను, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, వివిధ గ్రామాల సర్పంచులను, అధికారులు, సిబ్బందిని తదితరులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పిటిసిలు, ఎం.పి.టి.సి. లు, సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ఓపీ బ్లాక్‌లో కాలిపోయిన కరెంట్ కేబుల్

### ఇబ్బంది పడ్డ పేషంట్లు, సిబ్బంది

**సికింద్రాబాద్ మే 10 (ప్రజామంటలు):** గాంధీ దవాఖాన ఔట్ పేషంట్ బ్లాక్ లో మంగళవారం విద్యుత్ అంతరాయం కలిగింది. ఒక్కసారిగా కరెంట్ పోవడంతో ఔట్ పేషంట్లు, సిబ్బంది అయోమయానికి గురై, కొంత ఇబ్బంది పడ్డారు. అయితే వెంటనే స్పందించిన సంబందిత సిబ్బంది జనరేటర్లను ఆన్ చేసి, కరెంట్ సరఫరాను తాత్కలికంగా పునరుద్దరించారు. మంగళవారం ఉదయం 11.30 గంటల సమయంలో ఓపీ విభాగంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఓపీడీ విభాగంకు చెందిన విద్యుత్ కేబుల్ కాలిపోవడంతో సమస్య ఉత్పన్నం అయినట్లు సంబంధిత సిబ్బంది గుర్తించి, మరమ్మత్తు పనులు చేపట్టారు. డీజీల్ తెప్పించి, జనరేటర్ల సాయంతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. వైద్యసేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదని ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు స్పష్టం చేశారు. కాలిపోయిన కేబుల్స్ కు రిపేర్లు చేసి కరెంట్ సరఫరా రీస్టోర్ చేసేందుకు టీఎస్ఎమ్ఎస్ఐడీసీ, ట్రాన్స్కో ఇంజనీరింగ్ సిబ్బంది పనులు చేస్తున్నారు. ఔట్ పేషంట్ బ్లాక్ లో ఆయా డిపార్ట్మెంట్ లకు చెందిన ఓపీ వార్డులు, సెంట్రల్ ల్యాబ్లతో పాటు పీజీ హాస్టల్స్ నడుస్తున్నాయి. విద్యుత్ కేబుల్ మరమ్మత్తు పనులు చేపట్టామని, బుధవారం ఉదయం ఓపీడీ సేవలు యధావిధిగా కొనసాగుతాయని వివరించారు. గాంధీఆస్పత్రిలో విద్యుత్ షార్ట్సర్క్యూట్ తో తరుచుగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు, విద్యుత్ అంతరాయాన్ని నివారించేందుకు నూతన విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సుమారు రూ.20 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం పంపినట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం సెల్లార్ లోని డైట్ క్యాంటీన్ లో స్విచ్ బోర్డులో మంటలు వచ్చి కాలిపోగా, కొంత సేపు కరెంట్ కు అంతరాయం కలిగింది. గాంధీలో తరచుగా సంబవిస్తున్న కరెంట్ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## గాయపడిన యువజన కాంగ్రెస్ నాయకుడు
## పరామర్శించిన నాయకులు

**కరీంనగర్, మే 10( ప్రజామంటలు):** ఇటీవల జరిగిన వరంగల్ రైతు సంగర్షణ సభ సందర్భంగా మీటింగ్ నుంచి బయటకు వచ్చే సందర్భంలో ఒకే సారి అందరూ బయటకురాగ తోపులాట జరిగింది. అందులో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, మరో ఐదుగురు మహిళ కాంగ్రెస్ సభ్యులు తోపులాటలో కింద



పడే క్రమంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్ కంట్రోల్ చేసే క్రమంలొ గాయపడటం జరిగింది. అందులో భాగంగా చేతు ఫ్రాక్చర్ కావడం జరిగింది. అబ్దుల్ రహిమాన్ ను పరామర్శిండానికి కరీంనగర్ సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డీ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ తాజ్ ఉద్దీన్, మైనారిటీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ సయీద్ అకీల్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న వెంకటరామ్ రెడ్డి, మైనేని రోహిత్ రావు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ వైపులా అంజన్ కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఏ మోసిన్, బిసి సెల్ ప్రెసిడెంట్ పూలి ఆంజనేయులు గౌడ్, రామ్ రెడ్డి , బాబ్లీ విక్టర్, కలిమ్, ఇమ్రాన్, అజీజ్, శ్రీనివాస్ రెడ్డీ, సందీప్ ముదిరాజ్ అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చారు.

## పేదింట్లో కల్యాణలక్ష్మి కాంతులు, ఆడబిడ్డలకు అండగా తెలంగాణ సర్కారు

### - మంత్రి గంగుల

**కరీంనగర్ మే 10 (ప్రజామంటలు):** తెలంగాణ సర్కారు నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి అందజేస్తూ అండగా ఉంటుందని శిశు సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. హుజురాబాద్ సాయి రూప గార్డెన్ లో



నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 500 మంది లబ్ధిదారులకు సుమారు 5 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తో కలసి పంపిణీ చేశారు. బడుగు, బలహీన వర్గాల ఆడబిడ్డల వివాహాలకు ఇబ్బంది కలుగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సి.ఆర్. ఒక మేనమామ లాగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా 1,00,116/- రూపాయలను అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జెడ్పి చైర్మన్ కనమల్ల విజయ, అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆయా మండలాల తహశీల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.



పంపర సాగర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ బస్టాండ్ పరిసర ప్రాంతాలలో అన్నదానం. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, తుంగ కౌశిక్, వెంపటి అజయ్.



కరీంనగర్ పట్టణ జ్యోతినగర్ కుర్మ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సీడీపీ నిధుల నుండి 10 లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ అందజేస్తున్న మంత్రి గంగుల కమలాకర్. పాల్గొన్న మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ గందె మాధవి, కర్రె బీరయ్య, పబ్బుల వీరయ్య, కర్రె రాజమల్లయ్య, ఎగుర్ల రాంబాబు, దయ్యాల బీరయ్య, దయ్యాల వీరయ్య, కర్రె శ్రీనివాస్



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిషత్ కు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ స్వశక్తి కిరణ్ జాతీయ అవార్డు అందుకున్న ఎం.పి.పి. ఎం. స్వర్ణలత రాజనర్సింగరావు అభినందన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, కలెక్టర్ రవి

# రావణకాష్టంలా శ్రీలంక సంక్షోభం!

శ్రీలంకలో ప్రస్తుత సంక్షోభం ఇవ్వాళ ఒక్కరోజులో వచ్చింది కాదు. ప్రజలకు తాయిలాలు పంచి ఆర్థిక రంగాన్ని దివాళా తీసే పథకాలతో పాలకులు చేసిన పాపాలకు ఇవాళ ఫలితం అనుభవించాల్సి వస్తోంది. ప్రజలు తాయిలాలు తీసుకునే వరకు తీసుకుంటారు. పరిస్థితి శృతిమించితే తాటతీస్తారనడానికి తాజ పరిణామాలే ఉదాహరణ. చివరకు ప్రధాని రాజపక్స రాజీనామా చేశారు. పాలనచేయలేక చేతులెత్తేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖను తీసుకుని నడపాలని పిలిచినా ఎవరూ రాని దుస్థితి ఏర్పడింది. చివరకు ప్రధాని రాజపక్స రాజీనామా చేయక తప్పింది కాదు. అయినా ఈ సంక్షోభం రాజీనామాలతో సమిసి పోదు. రంకెలు వేస్తూ పరుగెడుతున్న జవానాశ్వాన్ని ఒడిసి పట్టి అదుపులోకి తెచ్చే సమర్థనేత కావాలి. అది ఇప్పుడున్న నాయకత్వానికి సాధ్యం కాకపోవచ్చు. అందుకే కోపోద్రిక్తులైన ప్రజల దాడిలో ఓ ఎంపి మరణించాడు. దాడుల నేపథ్యంలో సైన్యం రంగంలోకి దిగింది. కర్ఫ్యూ విధించారు. ఇదంతా కూడా పాలకుల చేతగాని తనంగా మారిన దానికి పరాకాష్ఠగా చూడాలి. ప్రజల ఓట్ల కోసం పథకాల పేరుతో డబ్బు పందేరం చేస్తే ఏమవుతుం దనడానికిది నిదర్శనంగా చూడాలి. పాలకుల దూరదృష్టి లోపం, ఒక్కసారి అధికారంలోకి వస్తే మళ్లీ ఆ అధికారన్ని నిలుపుకునేందుకు ఇబ్బడిముబ్బడిగా ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం దారుణం కాక మరోటి కాదు. ఇది ప్రపంచ దేశాలన్నింటికి కనువిప్పు కావాలి. ముఖ్యంగా భారత పాలకులకు, ప్రజలకు కూడా కనువిప్పు కావాలి. దేశానికి ఇంత అన్యాయం చేసి కూడా ఇంకా అధికారాన్ని పట్టుకొని వేలాడుతు న్నారని రాజపక్సలమీద ప్రజలు మండిపడుతున్నారు. దేశాధ్యక్షుడినుంచి సాధారణ మంత్రి వరకూ అన్నీ తామై వారే ఏలుతున్నందున కుటుంబపాలనను విమర్శించ దల్చుకున్నవారికి లంక కుటుంబపాలన ఇప్పుడు నిలువెత్తు నిదర్శనమైంది. కుటుంబ పాలనంటే అసమర్థపాలనే అని తీర్మానించ డానికి లంక సంక్షోభాన్ని ఉదహరిస్తున్నారు. ప్రభుత్వం మైనారిటీలో ఉన్నా అధ్యక్ష, ప్రధానులు కుర్చీ దిగనందుకు విపక్షాలు వారిపై రాజకీయ ఒత్తిడి పెంచాయి. చివరకు ప్రధాని రాజీనామా చేయక తప్పలేదు. ఎంపిని కూడా చంపారంటే ఎంతగా సంక్షోభం ముదిరిందో అర్థం చేసుకోవచ్చు. ఆహారం, చమురు, మందులు, విద్యుత్తు ఇలా ప్రతీ విషయంలోనూ రోజూ వెతుక్కోవాల్సిన దుస్థితిలో పడినప్పుడు ప్రజలను మాయ చేయడం కుదరదు. భారత్ కొద్దోగొప్పో ఆదుకున్నా పరిస్థితి దారికి రాలేదు. మహింద రాజపక్సే అధ్యక్షుడి గా ఉన్నప్పుడు చైనాతో చేయిచేయి కలిపి దేశాన్ని దాదాపుగా తాకట్టుపెట్టేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కష్టకాలంలో చైనా ఎక్కువగా ఆదుకోకపోవడం విశేషం. తమకష్టాలకు చైనా కారణమని ఎక్కువ మంది ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందున సాయం విషయంలో చైనా చేతులు దులిపేసుకుందని అంటారు. ఇటీవల భారతదేశం ఆర్థిక సాయంతోపాటు ఆహారాన్ని కూడా భారీగా అందించి లంకను ఆదుకుంది. ఆ తరువాత కూడా భారతదేశం నుంచి ఏదో రూపంలో సహాయం అందుతూనే ఉన్నది. ప్రస్తుత దుస్థితి ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. కానీ, ఆదాయం కంటే వ్యయం అధికంగా ఉండటం, అందుకోసం అందినమేరకు అప్పులు చేయడం, ఉత్పత్తి విషయంలో శ్రద్ధపెట్టకపోవడం, ఎగుమతికీ, వాణిజ్యానికీ ఉపకరించే మరిన్ని వస్తుసేవలపట్ల ఒక నిర్దిష్టమైన ఆలోచనావిధానం లేకపోవడం వంటి కారణాలు అనేకం తోసుకుని రావడంతో ఈ ఆర్థిక సంక్షోభం దాపురించింది. పర్యాటకంమీద ఆధారపడిన దేశం కావడంతో ఈ మహమ్మారి దానిని బాగా దెబ్బకొట్టింది. తేయాకు, బట్టలు ఇత్యాది ఎగుమతులు దెబ్బతిన్నాయి. ఇక అన్నింటికి మించి ప్రభుత్వం నయా ఉదారవాద విధానంతో



ఊబిలోకి పడింది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రతీ దేశాన్నీ నయా ఉదారవాద ఉచ్చులోకి లాగుతోందనడానికి ఇది ప్రబల ఉదాహరణ.

శ్రీలంకలో బద్దలైన ఆర్థిక సంక్షోభం గురించి ఇప్పటికిప్పుడు చేసేదేమీ లేదు. విషయం ముందే తెలిసినా పాలకులు పట్టించుకోలేదు. విదేశీ రుణం భారీగా పేరుకుపోవడం, వ్యాట్‌లో హెచ్చు మోతాదులో ఇచ్చిన రాయితీల ఫలితంగా ప్రభుత్వ ఆదాయం పడిపోయి ద్రవ్యలోటు పెరిగిపోవడం జరిగింది. విదేశీ రుణం తీసుకోవడం అన్నది బాగా కొంపముంచింది. శ్రీలంక పరిస్థితి ఇలా తారుమారవ డానికి బాధ్యత ఎవరిదన్న ప్రశ్నకు సమాధానం ఎలా ఉన్నా...పాలకలు దృష్టి లోపం అన్నది ఖచ్చితంగా చెప్పుకోవాలి. ఈ పతనానికి రాజపక్స ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందే.చైనా దేశంతో ఆర్థిక సంబంధా లు బలంగా పెంచుకుంటు న్నందు వల్లనే శ్రీలంకకు ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు కూడా దుయ్యబడు తున్నారు. శ్రీలంక విదేశీ రుణం భారీగా పెరిగి పోతున్నా నిమ్మకు నీరెత్తినట్టు అక్కడి ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరించ డం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. మన దేశంలోని కొన్ని రాష్ట్రాలు కూడా శ్రీలంక ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నాయని, పద్ధతులను మార్చుకోకపోతే ఆ రాష్ట్రాల్లో కూడా పరిస్థితులు అదుపు తప్పిపోతాయని హెచ్చరిస్తున్నారు. కొనుగోలుశక్తి పడిపోవడం, ఉత్పత్తి మందగించడం, నిరుద్యోగం వంటివి తోడుకావడం తో ఆర్థికరంగం కరిమింగిన వెలగపండులా మారింది. సంక్షోభం ముంచు కొస్తోందని కొంతమంది ముందు గానే హెచ్చరించినా ప్రభుత్వం జాగ్రత్తపడలేదు. సంక్షేమ పథకాలను కుదించుకోలేదు. ప్రభుత్వ వ్యయంలో కోతలు పెట్టడం, దాని పర్యవసానంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, దానికి తోడు ఆర్థిక మాంద్యం ఏర్పడే వాతావరణం నెలకొనడం అన్నవి చకచకా సాగి పోయాయి. ఈ క్రమంలో విదేశీ రుణాలను విరివిగా తీసుకోవలసిరావడం..దానివల్ల విధింధించే షరతులు అంతకంతకూ విషమంగా తయారయ్యాయి. ఈ కారణంగా శ్రీలంక కొద్ది కాలంలోనే ఆ దేశం ఆర్థిక సంక్షోభాన్ని చవి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. అలాగే పాలనా నిర్వహణలో జరిగిన లోపాలూ చాలా ఉన్నాయి. అందుకే ఈ ఫలితాలను వ్యతిరేకిస్తూ ఇప్పుడు అక్కడి ప్రజానీకం పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నిరసనలకు దిగాల్సివచ్చింది. శ్రీలంక సంక్షోభం అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోవాలి. అదే పనిగా సంక్షేమ విధానాలను అమలు చేయడం, ప్రబుత్వ ఖజానాను దోచిపెట్టేలా చేయడం వల్ల ఆర్థకి సంక్షోభంలో కూరుకుపోడం ఖాయంగా గుర్తించాలి. ఇటువంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే సంక్షేమ పథకాల మీద వ్యయాన్ని తగ్గించుకోవాల్సిందే. ప్రభుత్వ వ్యయాన్ని కుదించడం వంటి చర్యలు అనివార్యంగా చేపట్టాలి. అయితే ఇవన్నీచేయగల సమర్థుడు శ్రీలంకకు అవసరం. లేకుంటే రావణకాష్టం తప్పదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# కథల బుట్ట

అవంతీ రాజ్యాన్ని పాలించే విజయేంద్రవర్మ పిల్లలు పుట్టలేదనే దిగులుతో రాజ్య పరిపాలనపై దృష్టి పెట్టలేక పోయేవాడు. ఫలితంగా అవినీతి, అరాచకాలు, దొంగతనాలు, దోపిడీలు పెరిగి పోయి రాజ్యం అల్లకల్లోలంగా మారిపోయింది. వారసులు లేరను కుంటున్న వేళ కుమారుడు పుట్టాడు. రాజుకు, ప్రజల ఆనందానికి అవధులు లేవు. లేక లేక పుట్టిన కుమారున్ని అల్లారు ముద్దుగా పెంచడం వలన విద్యాబుద్ధులు అబ్బలేదు సరికదా మంచి, మానవత్వం ఎవరి పట్ల ఎలా మెలగాలి అన్నవి వంట పట్టించుకోకుండా అల్లరి చిల్లరగా తిరిగేవాడు.



రాజకుమారున్ని సన్మార్గంలోకి ఎలా మార్చాలా అని రాజు మదన పడసాగాడు . కుమారుని పుట్టిన రోజున పేదలకు , బ్రాహ్మణులకు పండ్లు, వరహాలు దానం చేస్తే మంచి జరుగుతుందని రాజగురువు సలహా ఇస్తాడు. ఆయన చెప్పిన ప్రకారం రాజకుమారుని చేతుల మీదుగా దానం చేస్తూ ఒక ఋషి తలపై ఆకతాయిగా పండ్ల బుట్టను బోర్లించి రాజకుమారుడు అపహాస్యం చేయసాగాడు. ఋషి ఉగ్రుడై "పిలిచి అవమానించినందుకు గాను నీవు బుట్టగా మారి పోదువు గాక" అని రాజకుమారుణ్ణి శపిస్తాడు. రాజ కుమారుడు బుట్టగా మారిపోతాడు. ఈ హఠాత్పరి ణామానికి రాజు హతాశుడై ఋషి కాళ్ళ మీద పడి క్షమించమని వేడుకొని శాప విముక్తి మార్గం చెప్పమని వేడుకొంటాడు.

"ఈ రోజు నుంచి మీ కుమారునికి గురువుల ద్వారా నీతి కథలు, స్ఫూర్తి నిచ్చే కథలు, సన్మార్గంలో నడిపే రక రకాల కథలను వినిపించండి. అలా నేర్చుకున్న కథలను రాజ్యంలో ప్రజలందరికీ చెప్పి వారిలో కూడా పరివర్తన తేవాలి.అలా అందరిలో మార్పు వచ్చిన రోజే మీ కుమారుడు పూర్వ రూపం పొందుతాడు" అని ఋషి సెలవిస్తాడు.

రాజకుమారుడు బుట్టగా మారి గురువుల దగ్గరకు వెళ్ళి అన్ని రకాల నీతి కథలను, సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే అనేక కథలను నేర్చుకున్నాడు.

తర్వాత బుట్ట ఆకారంలో గుణగుణ నడుచుకుంటూ రాజ్యమంతా తిరిగి కథలు చెప్పసాగాడు. ప్రజలందరూ కథలబుట్ట కోసం ఆసక్తిగా ఎదురు చూసేవారు.

కథల బట్ట వచ్చి మంచి మంచి కథలు చెబుతుంటే అందరూ ఆసక్తిగా వినేవారు.

అలా అలా కథల ద్వారా మంచి, మానవత్వం, నీతి నిజాయితీ, దేశ భక్తి, కార్యదీక్ష,అంకితభావం లాంటి మంచి లక్షణాలు అలవర్చుకోవడం వలన ప్రజల్లో నైతిక విలువలు పెరిగాయి. ఫలితంగా రాజ్యంలో అవినీతి, అరాచకాలు, దోపిడీలు తగ్గి పాడి పంటలతో రాజ్యం సుభిక్షంగా మారసాగింది. రాజకుమారుడు అసలు రూపం పొందాడు. రాజు రాజ కుమారుణ్ణి రాజ్యాభిషిక్తున్ని చేశాడు.

రాజు గ్రామగ్రామాన కథల చావిడీలు కట్టించి వాటికి కథల బుట్ట అనే పేరు పెట్టి మంచి కథకులతో రోజూ నైతిక విలువలు పెంపొందించే నీతి కథలు చెప్పించ సాగాడు. ఫలితంగా ఇతర దేశాల కన్నా అవంతీ రాజ్యం అన్నింటా అగ్రగామిగా నిలబడి ఆదర్శ ప్రాయంగా నిలిచింది.

-ద్వారపురెడ్డి. జయరాం నాయుడు, కైకలూరు, 9441519570

# ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత కన్యక

వైశాఖ శుక్ల దశమి కన్యకా పరమేశ్వరి జయంతి

దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించడమే జగజ్జనని కన్యక అవతారం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, త్రైమూర్త్య దేవతలకు మూలకారణమైన భువనేశ్వరీ దేవిని "కన్యక పరమేశ్వరి" రూపమున పూజించడం సదాచార పరంపరగా కొనసాగుతున్నది. గోదావరి తీరాన గల 714 గోత్రీకులకు నిలయాలైన 18 పట్టణాలకు కేంద్రంగా, పెనుగొండ ముఖ్య పట్టణంగా, మహా సంపదలతో, వైశ్యులలో తలమానికమైన కుసుమశ్రేష్ఠి, కుసుంబా దేవి దంపతులకు, అనేక జన్మల ఆర్జితాలైన పుణ్యాలకు తోడు, పుత్రకామేష్ఠి యాగ ఫలం ఏకమై, జగజ్జనని పరమేశ్వరి దేవి వైశాఖ శుక్లపక్ష దశమి నాడు అవతరించింది. అంతకు కొన్ని నిముషాల ముందే ఒక బాలుడు జన్మించాడు. పరమేశ్వరుని పూజా ఫలమైన కుమారునికి, విరూపాక్షుడు అని "జగజ్జనని" అవతారమైనందున "పరమేశ్వరి" అని నామకరణాలు చేశారు. దేవి సర్వ ప్రాణులలో శక్తి రూపంతో వస్తున్నందున "వాసవి" అని, పర పురుషుల వైపు చూడక పరమేశ్వరుని యందే మనసు లగ్నం చేసినందున "కన్యక" అని, నామాంకిత అయినది.

ఇరువురును, కులగురువు భాస్కరాచార్యుని వద్ద వేదోక్త సంస్కారాలు, వేదాంగాలు నేర్చుకోగా, పరమేశ్వరి పండితుల చెంత, సంగీత, నాట్య, సకల కళలలో, అసమాన ప్రతిభురాలై, విదుషీమణి అయినది. యుక్త వయస్కుడైన విరూపాక్షునకు సంపన్న కుబేరుడైన అరిధి శ్రేష్ఠి కూతురు రత్నావళితో, వివాహం జరిపించారు. పరమేశ్వరి యవ్వనవతియై, విశ్వమయుడైన, మృత్యుంజయుడి యందే, మనసు లగ్నం చేసి నిరంతరం ధ్యానం చేస్తుండేది. ఇలా ఉండగా రాజ మహేంద్ర వరాన్ని పాలించే, దుష్టుడైన విష్ణువర్ధనుడు పక్క రాజ్యాలను జయించి, తిరిగి వెళుతూ, పెనుకొండ వద్ద ఉద్యానవనంలో బస చేయగా, కుసుమశ్రేష్ఠి తమ ప్రభువును దర్శింప కట్నకానుకలు, దాసదాసీ జనంతో వెళ్ళాడు. రాజును చూడడానికి, మహేశ్వరి... తన తల్లి కుసుంబా దేవితో వెళ్ళి, ఆమె వెనుక నిల్చుంది. అపురూప సౌందర్యవతి అయిన మహేశ్వరిని, రాజు చూసి, కామవాంఛా పరవశుడై, తాను వివాహం చేసుకుంటానని, కాదంటే బలవంతంగా తీసుకు వెళతానని ప్రకటిస్తాడు. 714 గోత్రికులు సమావేశమై, ఇట్టి వివాహం వర్ణ సంకరం, వయో వ్యత్యాసముచే అనుచితం అని నిర్ణయించారు.

అయితే రాజుకు నచ్చజెప్పి పంపుతారు. కొద్ది



దినాలకు, విష్ణువర్ధనుడు వివాహ ప్రయత్నం చేయగా, పరమేశ్వరిని ఇవ్వడానికి సిద్ధంగా లేమని, సమాధానం చెపుతారు. ఇది ఇది విన్న వెంటనే రాజు సందేశ హరులను, ఖైదు చేస్తాడు. వారు తప్పించుకుని వినుకొండకు చేరుతారు. కులగురువు అయిన భాస్కరాచార్యుడు, అక్షయ నామ సంవత్సర ఫాల్గుణ శుక్లపక్ష పాడ్యమినాడు, 18 పట్టణాల 714 గోత్రి కులతో, నగరేశ్వర మండపాన సమావేశపరచి, మహేశ్వరితో పాటు అగ్ని ప్రవేశం చేయ నిర్ణయించారు. కన్యక అభిప్రాయం కోరగా ఆమె, "పరంజ్యోతి" నుండి తనను ఎవరూ వేరు పరచ జాలరాని, అగ్ని ప్రవేశం ద్వారా జ్ఞాన మార్గాన పరమేశ్వరుని చేరుకుని, కైలాసవాసిని కాగలనని తేల్చి చెప్పింది. ఇది విన్న కొంతమంది ప్రాణ భయంతో పారిపోగా 102 గోత్రికులు, కన్యకతో ప్రాణ త్యాగానికి సంసిద్ధులు అవుతారు. అగ్ని ప్రవేశం సమయాన, వాసవి తన తల్లిదండ్రులు నలకూబర దంపతులని, వీరనారాయణ పుర వాసులగు, ధన గుప్త దంపతులు, కైలాస నివాసులు, నందీశ్వర దంపతులని, 102 గోత్రీకులు ప్రమధ గణాలకు చెందిన వారని, వివరించింది. శిష్యులంతా, వేద ఉపదేశ మార్గమును వీడ వలదని, వేదోక్త సంస్కారాన్ని ఆచరించాలని, గాయత్రి మంత్ర జపం ఆచరించాలని, శృతి స్మృతి నిర్దేశిత మార్గాన్ని అనుసరించాలని, ధర్మ మార్గాన్ని వీడ వలదని బోధించింది. అలా అగ్నిగుండాన ప్రవేశించి, ఆత్మార్పణం ద్వారా కోరుకున్న స్థానాన్ని పొందింది. 102 గోత్రికులు కన్యకను అనుసరించి, పుణ్యలోక ప్రాప్తి పొందారు. ఆనాటినుండి వైశ్యులు, త్రిమూర్తులకు మూలకారణమైన భువనేశ్వరిని, "కన్యకా పరమేశ్వరి" రూపాన పూజించడం సదాచారంగా, సత్ సంప్రదాయంగా మారింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494


# ప్రజాగ్రహంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంక

## అధ్యక్షుడు గోటబయి రాజపక్స ఇంటికి నిప్పు

## ఆందోళనకారుల ఆగ్రహజ్వాలలకు లంక విలవిల

## మహేంద్ర తండ్రి విగ్రహం ధ్వంసం

కొలంబో,మే10 : ఆర్థిక సంక్షోభం కారణంగా శ్రీలంకలో మొదలైన ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఈ పరిణామాలకు బాధ్యత వహిస్తూ ప్రధాని మహింద రాజపక్స తన పదవికి రాజీనామా చేసినప్పటికీ ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులు



హంబన్‌టోట నగరంలోని మెదములానాలో ప్రధాని మహింద రాజపక్సే, అతని తమ్ముడు అధ్యక్షుడు గోటబయ రాజపక్స ఇంటికి నిప్పు పెట్టారు. అంతేకాక కొందరు మహింద తండ్రి జ్ఞాపకార్థం నిర్మించిన డీఏ రాజపక్స విగ్రహాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో పాటు అధికార కూటమికి చెందిన మంత్రులు, శాసనసభ్యుల పలు ఆస్తులను ఆందోళనకారులు ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో శ్రీలంక అధ్యక్షుడి నివాసాన్ని ఆర్మీ ఆధీనంలో తెచ్చుకుంది. రాజపక్స నివాసం వద్ద భారీ సంఖ్యలో ఆందోళనకారులు రావడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. పరిస్థితి తీవ్రతరం కావడంతో ఆందోళన కారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ కూడా ప్రయోగించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాజపక్స అధికారిక నివాసం వద్ద వేల సంఖ్యలో బలగాలను మోహరించారు. ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకలో సోమవారం అనూహ్య పరిణామాలు నెలకొన్నాయి. ప్రజలు, ప్రతిపక్షాలు చేస్తున్న నిరసనల నేపథ్యంలో ప్రధానమంత్రి మహింద రాజపక్స వెనక్కితగ్గి.. తన పదవికి రాజీనామా చేశారు. నిరసన కారులు ప్రజాప్రతినిధుల ఇళ్లు, కార్యాలయాలపై విధ్వంసానికి దిగారు. హంబన్‌టోటలోని రాజపక్సల పూర్వీకుల ఇంటిని ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులు తగలబెట్టి విధ్వంసం సృష్టించారు. దేశవ్యాప్తంగా పెల్లుబుకుతున్న నిరసన జ్వాలలకు ప్రధానమంత్రి మహింద రాజపక్స తలొగ్గి.. ఎట్టకేలకు తన పదవి రాజీనామా కూడా చేశారు. అంతకు ముందు, కొలంబోలో ప్రధాని మహింద రాజపక్స నివాసం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై ప్రభుత్వ మద్దతుదారులు దాడి చేయడం వల్ల శ్రీలంక ఒక్కసారిగా భగ్గుమంది. ఇరు వర్గాల ఘర్షణలతో కొలంబో నగరం అట్టుడికింది. ఈ ఘర్షణల్లో అధికార పార్టీకి చెందిన ఎంపీ అమరకీర్తి అతుకొరాల ప్రాణాలు కోల్పోయారు. పలువురు ప్రజాప్రతినిధుల ఇళ్లు, కార్యాలయాలపై ఆందోళనకారులు విధ్వంసానికి దిగారు. మాజీ మంత్రి జాన్‌స్టన్ ఫెర్నాండోకు చెందిన కార్యాలయాన్ని తగలబెట్టారు. ఆయనకు చెందిన హోటళ్లకు కూడా నిప్పంటించారు. మాజీ మంత్రి నిమల్ లాన్‌జా ఇంటిపైనా దాడి చేశారు. మొరటువా మేయర్ సమన్ లాల్ ఫెర్నాండో ఇంటికి నిప్పటించారు. కొలంబోలో అధికార పార్టీ కార్మిక నేత మహింద కహండగామగె ఇంటిపైనా దాడి చేశారు. అలాగే, వలాల్‌వటియా ప్రదేశీయ సభ ఛైర్మన్ ఉడెని అతుకొరాల ఇంటిపైనా నిరసనకారులు దాడి చేశారు. హంబన్‌టోటలోని రాజపక్సల పూర్వీకుల ఇంటిని ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారులు తగులబెట్టారు. కురునెగలలోని ప్రధాన మంత్రి మహిందా ఇంటికి కూడా నిరసనకారులు నిప్పంటించారు. హంబన్‌టోటలోని మెదములానాలో.. మహిందా, గొటబాయ తండ్రి జ్ఞాపకార్థం నిర్మించిన రాజపక్స మెమోరియల్‌ను కూడా నిరసనకారులు ధ్వంసం చేశారు.జలఫిరంగులను ఉపయోగించినా.. అంతకుముందు, కొలంబోలోని మైనాగోగామా, గొటాగోగామా పేరుతో ఏర్పాటు చేసుకున్న శిబిరాలపై నిరసనకారులు విరుచుకుపడ్డారు. శ్రీలంక ప్రధాని అధికారిక నివాసం టెంపుల్ ట్రీస్ వెనుక గేటు దగ్గర అగ్నిప్రమాదం జరిగినట్లు శ్రీలంక మీడియా తెలిపింది. పోలీసులు జలఫిరంగులును సైతం ప్రయోగించారు. బాదుల్లా జిల్లా పార్లమెంటేరియన్ తిస్సా కుట్టియారాచ్ ఇంటిపై కూడా నిరసనకారులు దాడి చేసి, ఆపై నిప్పంటించారు. దాడిలో పుట్టలం ఎంపీ శాంత నిశాంత ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. హింసాత్మక ఘర్షణల తర్వాత దేశ వ్యాప్తంగా కర్ఫ్యూ విధిస్తున్నట్లు ఆదేశాలు జారీ అయ్యాయి.

# అసని తుఫాన్ ప్రభావంతో విమాన సర్వీసులు రద్దు

## భారీగా వీస్తున్న ఈదురుగాలులతో అంతరాయం

## తీరప్రాంత జిల్లాల్లో అప్రమత్తం అయిన అధికారులు

విశాఖపట్టణం,మే10 : బంగాళాఖాతంలో అసని తీవ్ర తుఫాను కారణంగా పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. చెన్నై ఎయిర్ పోర్టు నుంచి హైదరాబాద్, విశాఖ, జైపూర్, ముంబై వెళ్లే విమానాలను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి అన్ని ఇండిగో విమానాలను ముందు జాగ్రత్తగా రద్దు చేశారు. మొత్తం 23 సర్వీసులు రద్దు చేసినట్లు ప్రకటించింది ఇండిగో. ఎయిర్ ఏషియాకు చెందిన ఢిల్లీ-విశాఖ, బెంగళూరు-విశాఖ సర్వీసులు రద్దయ్యాయి. ఎయిర్ ఇండియాకు చెందిన ముంబై-రాయ్ పూర్- విశాఖ, ఢిల్లీ-విశాఖ ÷÷-లట్లు రద్దయ్యాయి. తుఫాను దృష్ట్యా తీవ్ర గాలుల వల్ల ముందు జాగ్రత్తగా విమాన సర్వీసులు రద్దు చేసినట్లు విమానసంస్థలు ప్రకటించాయి. తీవ్ర తుపానుగా కొనసాగుతున్న అసని.. తుపానుగా బలహీనపడే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర కోస్తాంధ్రకు దగ్గరగా వచ్చే అవకాశముందని వెల్లడించింది. తర్వాత దిశ మార్చు కొని ఉత్తర ఈశాన్యంగా ఒడిశా తీరం వెంట పయనించవచ్చునని అంచనా వేస్తున్నారు. 'అసని' మంగళ వారానికి తుపానుగా బలహీనపడే అవకాశముందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం సంచాలకులు డా.సునంద పేర్కొన్నారు. 'మంగళవారం వరకు వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర కోస్తాంధ్రకు దగ్గరగా వచ్చే అవకాశముంది. తర్వాత దిశ మార్చుకొని ఉత్తర ఈశాన్యంగా ఒడిశా తీరం వెంట పయనించే అవకాశముంది. ఈ క్రమంలోనే తీవ్రత తగ్గి తుపానుగా బలహీనపడొచ్చు. అనంతరం మరింత బలహీనమై తీవ్ర వాయుగుండం వాయవ్య బంగళాఖాతంలోకి పయనించే అవకాశముంద'ని అంచనా వేశారు. గంటకు 16 కి.మీ. వేగంతో పయనిస్తున్న తుపాను సోమవారం రాత్రికి విశాఖకు 350 కి.మీ. దూరంలో కేంద్రీకృత మైంది. అది తీరానికి దగ్గరగా వస్తే గాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని, తీరానికి దూరంగా పయనిస్తే ప్రభావం అంతగా ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. తుపాను కారణంగా మంగళ, బుధవారాల్లో ఏపీ తూర్పుగోదావరి, కోనసీమ, అనకాపల్లి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలతోపాటు ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు పడొచ్చు. గాలులు గంటకు 40 కి.మీ. నుంచి 60 కి.మీ. వేగంతో వీచే అవకాశముంది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని ఆనందపురం, అచ్యుతాపురం మండలాల్లో గాలుల తీవ్రతకు పలు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. వాటిని సరిచేసి, విద్యుత్తు పునరుద్ధరణ చర్యలు తీసుకున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ మహేంద్రనాథ్ తెలిపారు. కర్నూలు, బెంగళూరు, హైదరాబాద్ నుంచి విశాఖకు సోమవారం మధ్యాహ్నం నుంచి వచ్చిన విమానాలు వాతావరణం అనుకూలించకపోవడంతో చాలాసేపు గాలిలో చక్కర్లుకొట్టి వెనుదిరిగాయి. రాత్రికి ముంబై, చెన్నై, విజయవాడ, హైదరాబాద్‌ల నుంచి విశాఖకు రావాల్సిన ఇండిగో విమానాలను రద్దు చేశారు. తుపాను నేపథ్యంలో వాల్తేరు రైల్వే డివిజన్ అప్రమత్తమైంది. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంపై 'అసని' ప్రభావం అధికంగా కనిపించింది. ఉప్పాడ, సుబ్బంపేట, సూరాడపేట, మాయాపట్నం, కోనపాపపేట గ్రామాలపై అలలు ఎగసి పడుతున్నాయి. పలువురి ఇళ్లు కోతకు గురై కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఉప్పాడ నుంచి కాకినాడ వరకున్న బీచ్ రోడ్డుపైకి సముద్రం నీరు చొచ్చుకు రావడంతో వాహనాల రాకపోకలను నిలిపేశారు.

అలల తీవ్రతకు సోమవారం ఉప్పాడ తీరానికి భారీ బార్జి కొట్టుకొచ్చింది. అందులో సుమారు వంద లారీల భారీ మెటల్, జేసీబీలు ఉన్నాయి. కాకినాడ పోర్టులోకి వెళ్లలేని భారీ ఓడల వద్దకే బార్జిలో సరకు తీసుకెళ్లి లోడింగ్ చేస్తారు.బంగాళాఖాతంలో 'అసని' తుపాను కారణంగా తీవ్ర గాలులు వీయడంతో కోస్తా తీరం అల్లకల్లోలంగా మారింది. సోమవారం ఉదయం నుంచే విశాఖ తీరంలో అలలు ఎగిసిపడ్డాయి. రుషికొండ, సాగర్‌నగర్ ప్రాంతాల్లో సముద్రం కొంత ముందుకు వచ్చింది. గాలుల తీవ్రతకు కొన్నిచోట్ల 15-20 అడుగుల వరకు అలలు ఎగిసిపడ్డాయి. సముద్రంలో సుడులు తిరుగుతుండటంతో పర్యాటకులను తీరంలోకి అనుమతించలేదు. హార్బరు, రుషికొండ వద్ద పర్యాటకశాఖ నడిపే విహార బోట్లను నిలిపేశారు.

# పసలేని ఆరోపణలు..

మొదటిపేజీ తరువాయి..

కొంత మంది రాజకీయ నాయకులు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిని పట్టుకుని సోయి లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్ పుట్టిన నాడే వందల ఎకరాలు ఉన్న ఇంట్లో పుట్టిండు. ఆయనకు ఆస్తులు కొత్త కాదు. పొలం మధ్యలో ఇల్లు కట్టుకుంటే ఫామ్ హౌజ్ అని పేరు పెట్టి, అడ్డగోలు ప్రచారాలు చేస్తున్నారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన వ్యక్తి సీఎం కావడం వల్లే రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. రూ. 50 వేల కోట్లను రైతుబంధు రూపంలో 63 లక్షల మంది రైతులకు ఇచ్చారు. రైతు ఏ కారణంగా చనిపోయినా కూడా రైతు బీమా కింద రూ. 5 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతం మొత్తం ఒకప్పుడు దుర్భిక్ష ప్రాంతం. ఇలాంటి ప్రాంతాలకు కాళేశ్వరం ద్వారా నీరందించి సస్యశ్యామలం చేశామని కేటీఆర్ తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో మానేరు మత్తడి దుంకుతుదని అనుకోలేదు. కానీ ఇవాళ అది ఆవిష్కృతమైందని కేటీఆర్ పేర్కొన్నారు. మానేరు ప్రాజెక్టుకు తమ కుటుంబానికి ఏదో అనుబంధం ఉందని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. తమ పూర్వీకులు మానేరులో భూములు కోల్పోయారని అన్నారు. వారి జ్ఞాపకార్థం స్కూళ్లు నిర్మించాలని తలపెట్టానని అంటూ..ఈ అనుబంధం గురించి తెలియజేసేందుకు కేటీఆర్ తమ పూర్వీకుల కథ చెప్పుకొచ్చారు. నానమ్మ ఊరు అప్పర్ మానేరులో, అమ్మమ్మ ఊరు మిడ్ మానేరులో, ఇంకో అమ్మమ్మ(అమ్మ సోదరి) ఊరు కూడా లోయర్ మానేరులో మునిగిపోయిందని కేటీఆర్ గుర్తు చేశారు. నానమ్మ, అమ్మమ్మల జ్ఞాపకార్థంగా మన ఊరు- మన బడి ప్రోగ్రాం కింద తన సొంత ఖర్చులతో పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం కోనాపూర్‌లో నానమ్మ వెంకటమ్మ జ్ఞాపకర్థంగా నిర్మించే స్కూల్ బిల్డింగ్‌కు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. పలు ఆసక్తికర విషయాలను కేటీఆర్ సభా వేదికగా వెల్లడించారు. పోసన్ పల్లి గురించి నానమ్మ చెప్తుంటే విన్నదే తప్ప చూసింది లేదని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు బీబీపేట్ వచ్చి ఇక్కడికి రాలేకపోయాను. బీబీపేట్‌లో సుభాస్ రెడ్డి పాఠశాల కట్టించినప్పుడు తాను కూడా పోసాన్ పల్లిలో నానమ్మ జ్ఞాపకార్థం బడి కట్టిస్తానని హామీ ఇచ్చాను. అందులో భాగంగా మన ఊరు- మన బడి కార్యక్రమం కింద నానమ్మ, అమ్మమ్మ ఊరిలో బడులు కట్టిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. రూ. రెండున్నర కోట్లతో నానమ్మ పేరు మీదు బడిని కడుతున్నాను. నానమ్మ ఆత్మ శాంతించాలని, ఈ ఊరికి సొంతంగా మేలు చేసిన వాళ్లం కావాలని ఈ నిర్ణయం తీసుకున్నానని కేటీఆర్ తెలిపారు. ఊరితో ఉండే అనుబంధాన్ని కేటీఆర్ పంచుకున్నారు. 80 ఏండ్లటి కింది కథ. నానమ్మది పోసాన్ పల్లి, తాతది సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని మోహినికుంట గ్రామం. అయితే నాయినమ్మ వాళ్లకు మగపిల్లలు లేరు. పెళ్లి చేసేటప్పుడే అల్లుడిని ఇల్లరికం అడిగారు. రాఘవరావు గారు ఇక్కడికే వచ్చారు. వ్యవసాయం చేసి ఇక్కడే స్థిరపడ్డారు. అప్పర్ మానేరు ప్రాజెక్టు అప్పటికీ కాలేదు. దాదాపు 45వ సంవత్సరం దాకా అంటే అప్పర్ మానేరు ప్రాజెక్టు కట్టేదాకా ఇక్కడే ఉన్నారు. నలుగురు అయిదుగురు పిల్లలను ఇక్కడే కన్నారు. ఈ చెరువు విస్తరించి మానేరు వాగు మీద అప్పర్ మానేరు డ్యాం కట్టాలని నిజాం నిర్ణయం తీసుకున్నప్పుడు, చెరువు విస్తరణలో వందల ఎకరాలు పోయాయి. 1940వ దశకంలో భూములను కోల్పోయారు. ఆనాటి రోజుల్లోనే భూమి కోల్పోయినందుకు రెండున్నర లక్షలు ఇచ్చింది. ఇప్పుడు ఆ విలువ కోట్ల రూపాయాల్లో ఉంటుందని కేటీఆర్ తెలిపారు. ఇక పోసాన్ పల్లి నుంచి సిద్దిపేటలోని చింతమడక గ్రామానికి తాత వెళ్లి ఐదారు వందల ఎకరాలు కొన్నారు. కేసీఆర్ పుట్టింది చింతమడకలోనే 1954లో జన్మించారు. మానేరు వాగుకు మాకు ఏదో అనుబంధం ఉంది. మానేరు వాగు మీద మొదట ప్రాజెక్టు కట్టినప్పుడు నానమ్మ భూములు పోయాయి. మిడ్ మానేరు ప్రాజెక్టు కడితే అమ్మమ్మ ఊరు కుదురుపాక మునిగిపోయింది. లోయర్ మానేరు డ్యాంలో ఇంకో అమ్మమ్మ(అమ్మ



సోదరి) ఊరు మునిగిపోయిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఇవన్‌ఈన గుర్తు చేసుకున్న మంత్రికేటీఆర్ తన నానమ్మ వెంకటమ్మ జ్ఞాపకార్థంగా స్కూల్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు కేటీఆర్ ట్వీట్ చేశారు. నానమ్మను స్మరించుకోవడానికి ఇంతకంటే మంచి మార్గం గురించి ఆలోచించడం లేదన్నారు. నా గ్రామం -నా పాఠశాల కార్యక్రమం కింద తన సొంత ఖర్చులతో పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. కామారెడ్డి జిల్లాలోని కోనాపూర్‌లో స్కూల్ భవనానికి ఇవాళ శంకుస్థాపన చేస్తున్నందుకు ఆనందంగా ఉందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు నిరుపేదలకు సీఎం కేసీఆర్ ఇస్తున్న కానుక అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'కోరుట్లపేట గ్రామంలో డబుల్ బెడ్రూంలో గృహ ప్రవేశం చేసిన అన్నదమ్ములకు, అక్కా చెల్లెళ్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మూడు ఇండ్లలో లాంఛనంగా వారికి ఇండ్లు అందజేసి, గృహ ప్రవేశం చేయించాం అని అన్నారు. లాంఛనంగా గృహప్రవేశం చేయించే సందర్భంగా ముగ్గురిని ఒకటే అడిగిన. మీరు ఎక్కడ ఉండేది అని అడిగిన?. ఇక్కడే గుడిసెలో ఉండేవాళ్లమని చెప్పారు. మరి ఇదే ఇల్లుగనక మీరు కట్టి ఉంటే ఎంత ఖర్చయ్యేదని అడిగిన.. రూ. 8లక్షల నుంచి రూ. 10లక్షలు ఖర్చవుతుండే, కానీ ప్రభుత్వమే మాకు నిర్మించి ఇచ్చిందని చెప్పారు. ఒక్క రూపాయి గానీ, ఒక పైసా గానీ ఎవరికైనా లంచం ఇచ్చారా?.. మీ సర్పంచో.. ఉప సర్పంచో.. వార్డు మెంబరో.. ఎంపీటీసీ ఎవరికైనా పైసా లంచం ఇవ్వాల్సి వచ్చిందా? అని అడిగిన. ఒక్క పైసా లంచం ఇవ్వాల్సిన అవసరం పడలేదన్నారు. మమ్మల్ని వెతికి.. ఇల్లు లేదని గుర్తించి.. అర్హత ఉందని భావించి డబుల్ బెడ్రూం ఇచ్చారు.. సంతోషం అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కేవలం రూ. 20వేలకోట్లతో ప్రభుత్వం బ్రహ్మాండంగా 2.70లక్షల ఇండ్లు నాణ్యంగా నిర్మించి పేదలకు అందజేస్తున్నది. ఇలాంటి కార్యక్రమం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో లేదు. కేవలం తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే ఉన్నది. కావాలంటే దేశంలో ఎక్కడైనా చూడొచ్చు. ఏ రాష్ట్రమైనా పోవచ్చు.. అక్కడ మీకు చుట్టాలున్నా.. అక్కడ మీకు దోస్తులున్నా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. రెండు బెడ్రూంలు, రెండు టాయిలెట్లు, ఒక హాలు, ఒక కిచెన్.. భారతదేశంలో ఇంత నాణ్యత ఇండ్లు కడుతున్న ప్రభుత్వం ఎక్కడా లేదన్నారు. 500 చదరపు అడుగుల్లో ఇంత బ్రహ్మాండంగా పేదవారికి రూపాయి కట్టాల్సిన అవసరం లేకుండా ఇస్తున్న ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడా లేదు. మేం ఏం కోరుతున్నమంటే.. ఇంత నాణ్యమైన ఇండ్లను చేతిలో పెట్టినప్పుడు.. చుట్టుపక్కల పరిశుభ్రత పాటించండి. మొక్కలు నాటండి. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఇండ్లను కాపాడుకోవాలని చెబుతున్నాం. ఈ ఇండ్లు మీకు కేసీఆర్ ఇస్తున్న కానుక. దీన్ని మీరు పిల్లలకు ఇచ్చుకునే విధంగా బ్రహ్మాండంగా మేయింటెన్ చేయాలని కోరుతున్నాం. గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలు తెలుసు. పల్లె ప్రగతిలో బ్రహ్మాండమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా చెట్లు, మిషన్ భగీరథలో భాగంగా మంచినీళ్లు, మంచినీళ్ల ట్యాంకులు, రైతులు వేదికలు, వైకుంఠధామాలు, నర్సరీలు ఇవన్నీ దేశంలో ఒక తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు అని వివరించారు. 24 గంటల కరెంటు వస్తున్నది, రైతుబంధు ద్వారా 50వేలకోట్ల రూపాయాల రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.రైతుబీమా ద్వారా రైతు కుటుంబానికి ఏమైనా అయితే రూ. 5లక్షలు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేని ఎన్నో కార్యక్రమాలు మన కోసం చేస్తున్న కార్యక్రమాలు. దయచేసి నేను కోరుకునేది మంచి కార్యక్రమాల్ని వాడుకోండి.. వినియోగించుకోండి. కొత్త పెన్షన్లు త్వరలోనే వస్తాయ్.. ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే. ఇచ్చిన ఆస్తిని సద్వినియోగం చేసుకోవాలని అంటూ కేటీఆర్ సూచించారు. ఈ సందర్భంగా మోహన్ అనే వ్యక్తి మృతి చెందగా.. సెస్ తరఫున మంజూరైన రూ. 5లక్షల బీమా చెక్కును మృతుడి భార్య పద్మకు మంత్రి అందజేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలో ఎస్‌డీఎఫ్, ఈజీఎస్ నిధులు రూ. 33లక్షలతో నిర్మించిన గ్రామీణ ప్రగతి ప్రాంగణం, రూ. 22లక్షల నిర్మించిన రైతువేదిక, సీడీఎఫ్ నిధులు రూ. 15లక్షలతో నిర్మించిన రెడ్డి సంఘ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. రూ. 5లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. అలాగే దమ్మన్నపేటలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాన్ని కేటీఆర్ ప్రారంభించారు.

# ఉక్రెయిన్‌కు సత్వరసాయం

## 40 బిలియన్ డాలర్ల ప్యాకేజీ సిద్ధంచేసిన అమెరికా

## రష్యాకు వ్యతిరేకంగా సమష్టి పోరాటానికి అమెరికా సన్నాహాలు

## 'లెండ్ అండ్ లీజ్' బిల్లుపై జోబైడెన్ సంతకాలు

## ఉక్రెయిన్‌పై కొనస్సగుతున్న బాంబుల మోత

## క్షిపణులతో విరుచుకుపడుతోన్న రష్యా

వాషింటన్,మే10: రష్యాకు వ్యతిరేకంగా సమష్టి పోరాటానికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు అమెరికా సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి రెండోప్రపంచ యుద్ధం నాటి



'లెండ్ అండ్ లీజ్' కార్యక్రమాన్ని మళ్లీ సచేతనం చేసింది. ఈ మేరకు బిల్లుపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతకాలు చేశారు. దీంతో కీవ్, తూర్పు ఐరోపాదేశాలకు బలం లభించినట్లైందని అమెరికా భావిస్తోంది. ఈ నేపథ్యంలో మే 9వ తేదీన ఉక్రెయిన్ రష్యాతో పోరాడేందుకు 40 బిలియన్ డాలర్ల ప్యాకేజీను సిద్ధంచేసింది. ఇది బైడెన్ కోరిన 33 బిలియన్ డాలర్ల ప్యాకేజీ కంటే పెద్దది.

" యుద్ధ రంగంలో ఉక్రెయిన్ విజయం సాధించడానికి ఈ ప్యాకేజీ చాలా కీలకమైంది. సైనిక సప్లై వ్యవస్థలో ఎటువంటి ఆటంకం ఏర్పడకుండా ఉండాలంటే కాంగ్రెస్ దీనిని ఆమెదించడం చాలా ముఖ్యం. ఇంకా పదిరోజులే గడువు ఉంది. కాంగ్రెస్ అనుమతి కోసం ఎదురుచూస్తే మా తదుపరి సాయం పంపడాన్ని ఆపలేము. కాంగ్రెస్ వీలైనంత త్వరగా దీనిని ఆమోదించాలి" అని జోబైడెన్ ఓ ప్రకటనలో వెల్లడించారు. సోమవారం క్యాపిటల్ హిల్‌కు అమెరికా మంత్రులు లాయిడ్ ఆస్టిన్, ఆంటోనీ బ్లింకన్ ఓ లేఖను పంపారు. దీనిలో మే 19వ తేదీకంటే ముందే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ తేదీ నాటికి నిధులు పూర్తిగా అడుగంటిపోతాయని పేర్కొన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ సాయం కావాలని కోరారు.

సైనిక చర్య పేరుతో దండయాత్రకు దిగిన రష్యా.. ఉక్రెయిన్‌పై బాంబుల మోత మోగిస్తోంది. క్షిపణులతో విరుచుకుపడుతోంది. దీంతో అనేక భవనాలు నేలమట్టమవుతున్నాయి. వాటి కింద ఎంతో మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాల్లో ఒకటైన ఖర్కివ్‌లో రెండు నెలల క్రితం రష్యా ఓ భవనంపై బాంబులు జారవిడిచింది. ఆ భవన శిథిలాల కింద తాజాగా 44 మృతదేహాలు బయటపడ్డాయి. ఖర్కీవ్‌లోని ఇజియం ప్రాంతంలో ఓ ఐదంతస్తుల భవనం రష్యా దాడులకు కూలిపోయింది. ఆ సమయంలో భవనంలో పౌరులు కూడా ఉన్నారు. మార్చి తొలి వారంలో ఈ ఘటన జరగ్గా.. అప్పటి నుంచి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ భవన శిథిలాల కింద 44 మృతదేహాలను అధికారులు గుర్తించినట్లు ఖర్కివ్ రీజనల్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఒలే సినెహుబోవ్ ఫేస్‌బుక్ ద్వారా వెల్లడించారు. ఉక్రెయిన్ పౌరులపై రష్యా సేనలు పాల్పడిన మరో భయానక యుద్ధ నేరంగా దీన్ని పేర్కొన్నారు. గత 11 వారాలుగా ఉక్రెయిన్‌పై రష్యా భీకర యుద్ధం సాగిస్తోంది. తొలుత సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన క్రెమ్లిన్.. ఆ తర్వాత జనావాసాలపైనా విరుచుకుపడింది. ఈ దాడుల్లో ఉక్రెయిన్‌లోని దాదాపు అన్ని నగరాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా ఖర్కివ్, మెరియుపోల్ భారీగా నష్టపోయాయి. ఇటీవల లుహాన్స్క్ ప్రాంతంలో ఓ పాఠశాల షెల్టర్ భవనంపై బాంబు దాడి చేయగా.. 60 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. అంతకుముందు మెరియుపోల్‌లోని ఓ థియేటర్‌పై రష్యా బాంబులు జారవిడిచింది. ఆ సమయంలో థియేటర్‌లో వెయ్యి మందికి పైగా ఉన్నారు. ఇందులో కనీసం 300 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇటీవల పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి

# జగిత్యాల జిల్లాలో దారుణం

## ఎంపీవోపై పెట్రోల్ పోసి నిప్పంటించిన వ్యక్తి

జగిత్యాల,మే10 : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామములో దారుణం జరిగింది. ఇంటి రహదారి కోసం సర్వే నిర్వహిస్తుండగా ఎంపీవో , ఎస్సై తో పాటు పలువురిపై చుక్క గంగాధర్ అనే వ్యక్తి పెట్రోల్ పోశాడు. పొలంలో మందు స్ప్రే చేసే డబ్బాలో పెట్రోల్ నింపి స్ప్రే చేసి నిప్పటించిన రైతు గంగాధర్. దీంతో ఎంపీవో రామకృష్ణరాజుకు నిప్పంటుకుని గాయాలయ్యాయి. సారంగాపూర్ ఎస్సై గౌతమ్ పవార్ సహా పలువురు అధికారులు తృటిలో తప్పించుకున్నారు. గాయపడిన ఎంపీవో రామకృష్ణరాజు జిల్లా ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణ రాజును జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పరామర్శించారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గంగాధర్ ఇంటి వద్ద దారి విషయంలో కొంతకాలంగా వివాదం నడుస్తోంది. అదే విషయమై గంగాధర్.. రోడ్డుకు అడ్డంగా కట్టెలు పెట్టాడు. ఎవరు నడవకుండా దారి



మూసేశాడు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఎస్సై గౌతమ్ పవర్, తహశీల్దార్ అరిపోద్దిన్, ఎంపీవో రామకృష్ణ వెళ్లారు. అప్పటికే పెట్రోల్ నింపిన స్ప్రేయర్‌తో ఉన్న గంగాధర్.. అధికారులపై పెట్రోల్ పిచికారి చేశాడు. అతన్ని ఆపేందుకు ఎస్సై ప్రయత్నించినా.. విఫలమయ్యారు. అంతలోనే అక్కడే ఉన్న ఎంపీవోకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రముఖ సంతూర్ వాయిద్యకారుడు శివకుమార్ శర్మ మృతి

## సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, ప్రముఖులు

న్యూఢిల్లీ,మే10: ప్రముఖ సంగీత విద్వాంసుడు, సంతూర్ వాయిద్యకారుడు పండిత్ శివకుమార్



శర్మ (84) మంగళవారం కన్నుమూశారు. తన ప్రత్యేక శైలితో సంతూర్ వాయిద్యాన్ని భారతీయ శాస్త్రీయ సంగీతంలో భాగం చేయడమే కాకుండా అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు. సంగీత ప్రియులను ఎంతగానో అలరించిన ఆయన భారత ప్రభుత్వం నుంచి 1991లో పద్మశ్రీ , 2001లో పద్మవిభూషణ్ పురస్కారాలను అందుకున్నారు. ఆయన మృతికి ప్రధాని మోడీ సహా పలువురు సెలబ్రెటీలు సోషల్ మీడియాలో సంతాపం తెలిపారు. పండిత్ శివకుమార్ శర్మ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని ప్రధాని మోడీ అన్నారు. భారత దేశ సాంస్కృతిక ప్రపంచం మరో కలికితురాయిని కోల్పోయింది. ఆయన సంగీతం రాబోయే తరాలను ఉర్రూతలూగిస్తూనే ఉంటుందని చెప్పారు. అంతేకాదు..తాను ఎప్పుడూ శివకుమార్ శర్మ ప్రేమగా గుర్తుంచుకుంటానని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ సానుభూతి తెలిపారు. పండిత్ శివకుమార్ మరణం సంగీత ప్రపంచానికి తీరనిలోటు. హరిప్రసాద్ చౌరాసియాతో కలిసి ఆయన స్వరపరిచిన 'శివ హరి'ఎప్పటికీ గుర్తిండిపోతుంది. ఆయన కుటుంబానికి, విద్యార్థులకు, అభిమానులకు శక్తి చేకూరాలని కోరుకుంటున్నా అని తెలుపుతూ బాలీవుడ్ గాయకుడు విశాల్ దడ్లాని ట్విటర్‌లో పోస్ట్ చేశారు. మీరు లేని లోటును ఎవ్వరూ తీర్చలేరు. మీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా అంటూ నటుడు మనోజ్ బాజ్‌పాయ్ సంతాపం తెలిపారు. పండిట్ శివకుమార్ శర్మ పదమూడేళ్ల వయసులో సంతూర్ నేర్చుకోవడం ప్రారంభించారు. సంతూర్‌ను ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో, తన శైలితో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అతని మొట్టమొదటి ప్రదర్శన 1995లో ముంబైలో ఇచ్చారు.

# వరంగల్ నరగంలో అద్భుతంగా హెల్త్‌సిటీ

## 24 అంతస్తులతో 2వేల పడకల పెద్ద ఆసుపత్రి నిర్మాణం

## వైద్యరంగానికి నిధుల కేటాయింపులు

## పేదలకు చేరువగా వైద్యసేవలు

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు

## కేంద్ర విధానాలతో పేదలకు భారంగా మారిందన్న మంత్రి

వరంగల్,మే10: కార్మికుల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. వరంగల్‌లో అద్భుతంగా హెల్త్ సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. సంవత్సరంలోగా 24 అంతస్తులతో 2వేల పడకల పెద్ద ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్మిక మాసోత్సవాల సందర్భంగా హనుమకొండ మెగా హెల్త్ కాంప్‌ను మంత్రులు ప్రారంభించారు. మంగళవారం ఆయన వరంగల్ లో నిర్మిస్తున్న హెల్త్ సిటీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి.. బీజేపీది మాటల ప్రభుత్వమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పేదలు బతికే పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకోవడం అభినందనీయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. కనీసం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ఉజ్వల్ పథకం కింద సిలిండర్లు ఇచ్చామని ప్రచారమే తప్ప ఇచ్చింది లేదన్నారు. గ్యాస్ ధరలు పెంచిన కారణంగా పేదలు తిరిగి పోయ్యిల కట్టెలను కొంటున్నారని తెలిపారు. కార్మికులకు ఉచిత బీమా చేసింది తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని స్పష్టం చేశారు. ఆటోలకు లైఫ్ టాక్స్ మాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడూ కార్మికులను పట్టించుకోలేదన్నారు. భవన నిర్మాణ కార్మికులకు లక్ష మోటార్ సైకిల్స్ ఇవ్వాలని సీఎం నిర్ణయించారని పేర్కొన్నారు. వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏడాదిలోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్‌పై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రశంసల వర్షం కురిపించారు. నిత్యం కార్మికుల మధ్య ఉంటూ శ్రమజీవిలా కష్టపడే నాయకుడు వినయ్ భాస్కర్ అని కొనియాడారు. కార్మిక చైతన్య మాసోత్సవం సందర్భంగా హనుమకొండ టీటీడీ కల్యాణ మండపం ప్రాంగణంలో వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి ప్రారంభించారు. అంతకుముందు



వరంగల్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మంగళవారం ఉదయం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరీశ్‌రావును అర్చకులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు, ఈవో పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. హరీశ్‌రావు వెంట మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఉన్నారు. వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఆస్తప్రుల్లో మౌళికవసతులకునిధులు వెచ్చిస్తున్నామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. పేదలకు ఐవద్యం ముంగిట్లోకి తీసుకుని రావాలన్నదే లక్ష్యమని అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో రేడియాలజీ సేవల భవనం, 41 పడకల జనరల్ వార్డ్, డెడికేటెడ్ పీడియాట్రిక్ కేర్ యూనిట్ ప్రారంభించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, టీఎస్ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతు బంధు లేదు, ఇక్కడ అమలయ్యే పథకాలు లేవని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. దమ్ముంటే అక్కడ పథకాలు అమలు చేసి ఇక్కడ మాట్లాడాలని సవాల్ విసిరారు. గిరిజన తండాల అభివృద్ధికి వెయ్యికోట్లు ఖర్చుచేస్తామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా అణగదొక్క బడ్డదని, ఆ పాపంలో తాము కూడా ఉన్నామని తెలిపారు. అప్పటి పార్టీలు చెప్పినట్టు నడుచుకోవాల్సివచ్చిందని వివరించారు. పిచ్చికూతలు కూసే కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలను తిప్పికొట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.



## బిజెపి నుండి టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**కొడిమ్యాల మే 10 (ప్రజా మంటలు):** కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు ఐలవేని సతీష్, నారా రంజిత్ గౌడ్ తోపాటు మరో 12 మంది కి చొప్పదండి శాసనసభ్యులు రవిశంకర్ మంగళవారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేన్నెని స్వర్ణలత, జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొండాపూర్ సర్పంచ్ సామంతుల ప్రభాకర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెల్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు కోలాపురం రమేష్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మీడియా సెల్ మండల అధ్యక్షుడు గుండు రాజ్ కుమార్, వార్డు సభ్యులు మొగిలి రాకేష్, దీకొండ చంద్రశేఖర్, కాయిత జలజ- రాజు, బైరి వెంకటి, గుండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయమా?
# టిఆర్ఎస్ కార్యాలయమా?

### ఎంపీడీవోకు బిజెపి మండల శాఖ వినతి పత్రం

**ఇబ్రహీంపట్నం మే 10 (ప్రజామంటలు):** బిజెపి మండల శాఖ అధ్యక్షతన ఎంపిడివో కటకం ప్రభు కు పత్రం అందజేయడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయమైన మండల



పరిషత్ ఆఫీసును, ప్రజాప్రయోజనాల దృష్ట్యా అభివృద్ధి కార్యాలయంగా ఉంచాలి. కాని గత కొద్ది సంవత్సరాలుగా ఇట్టి కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంగా మార్చి పార్టీ కార్యక్రమాలను నిర్వహించడం సరైనది కాదు అని, ప్రభుత్వ కార్యాలయంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ తేది 9-5-2022 నిర్వహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇల్లందుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బట్టు జకరయ్య, నాయకులు తీగల శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్,వై బాలు, పూస్తెమ్ మహేందర్, మారుతి, భాస సాయి కుమార్, నవీన్, అరుణ్, ఇల్లెందుల తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి పట్ల మానవత్వాన్ని చాటుకున్న హుస్నాబాద్ పోలీసులు


**హుస్నాబాద్ మే 10 (ప్రజామంటలు):** పింఛన్ డబ్బుల కోసం తన మనుమడితో వచ్చిన ఓ వృద్ధురాలిని మనవడు నడి బజార్ లో వదిలి వెళ్లగా దారి తప్పిన వృద్ధురాలి ఆచూకీ తెలుసుకుని స్వగ్రామానికి పంపించి పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు.



సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మల్ చెరువు తండాకు చెందిన భూక్య లక్ష్మీ (90) తన మనవడితో కలిసి పింఛన్ డబ్బులు తీసుకొని ఆస్పత్రిలో చూపెట్టుకోవడానికి హుస్నాబాద్ పట్టణానికి రాగా, హుస్నాబాద్ బస్ స్టాండ్ వద్ద వృద్ధురాలు లక్ష్మిని ఆమె మనుమడు వదిలిపెట్టి ఎటో వెళ్లిపోయాడు. దీంతో వృద్ధురాలు బస్టాండ్ సమీపంలోని దుకాణాల వద్ద అటు ఇటు ఎండలో అయోమయంగా తిరుగుతూ దుకాణాల ముందు తచ్చాడుతు%శీ%డడాన్ని గమనించిన స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఎస్సై శ్రీధర్ ఆదేశానుసారం బ్లూ కోటు సిబ్బంది శంకర్ వృద్ధురాలి వద్దకు చేరుకొని ఆమె ఆచూకీ తెలుసుకున్నారు. అనంతరం మల్ చెరువు తండా గ్రామ సర్పంచ్ కు ఫోన్ చేసి వృద్ధురాలి కుమారుడు వీరయ్యను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కళ్ళు కూడా సరిగా కనిపించని వృద్ధురాలిని ఇలా నడి రోడ్డు పై వదిలి వెళ్లడం సరి కాదని, మరోసారి ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని హెచ్చరించి వృద్ధురాలిని ఆటోలో క్షేమంగా స్వగ్రామానికి పంపించారు. వృద్ధురాలు పట్ల సమయానికి స్పందించి మానవత్వం చాటుకున్న పోలీసులను పలువురు అభినందించారు.

## సరస్వతి శిశు మందిర్ భవన నిర్మాణానికి రూ. 50 వేల వితరణ

**హుస్నాబాద్ మే 10 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త గౌరిశెట్టి



రవీందర్ 50 వ జన్మదినం సందర్భంగా పాఠశాల భవన నిర్మాణానికి 50 వేల రూపాయల చెక్కును పాఠశాల భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పాఠశాల కార్యదర్శి గంగం రామిరెడ్డి, ఉపాధ్యక్షులు నాగేల్లి కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు గట్టు రమాదేవి, గౌరీ శెట్టి సునీత, సంఘవి తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, జెడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** తెరాస పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలాబీజేపీ దొంగ మాటలకు వారి చెంప చెల్లు మనేలా తెరాస సోషల్ మీడియా ముందుకు సాగాలని అసత్య ప్రచారాలతో ప్రజలని మభ్య పెడుతున్న బీజేపీ నాయకులను వారి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీష్ రెడ్డి అన్నారు. జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో సోషల్ మీడియా సమావేశం మంగళవారం జగిత్యాల పట్టణంలోని విరుపాక్షి ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీష్ రెడ్డి హాజరై సోషల్ మీడియా వారియర్స్‌కి దిశ నిర్దేశం చేశారు. జగిత్యాల నియోజక వర్గంలోని సోషల్ మీడియా నాయకులకు కార్యకర్తలకు నేటి సమాజంలో సామాజిక మాధ్యమాలలో ఉన్న విలువలను వివరించారు. అనంతరం డిజిటల్ తెర ద్వారా సోషల్ మీడియాలో జరుగుతున్న పరిమాణాలు విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోషల్ మీడియా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే, జెడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్లు తెరాస పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా బీజేపీ దొంగ మాటలకు వారి చెంప చెల్లు మనేలా... తెరాస సోషల్ మీడియా ముందుకు సాగాలన్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలని మభ్యపెడుతున్న బీజేపీ నాయకులను వారి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు మరియు ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా నియోజవర్గ ఇంచార్గ్ లు, మండల అధ్యక్షులు, తెరాస పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు మరియు ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా నియోజవర్గ ఇంచార్గ్ లు, మండల అధ్యక్షులు, తెరాస పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు

### - సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి మే 10 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని పాల్గొన్న మంత్రి రాష్ట్రంలో ఉన్న దళితుల అభ్యున్నతి కోసమే సీఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టారు అని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అని అన్నారు. మండల కేంద్రం లోని శ్యామ్ సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దళిత బంధు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.... ఎన్నో దశాబ్దాలుగా దళితులు ఆర్దికంగా వెనకబడి ఉన్నారని వాళ్ళు కూడా ఆర్దికంగా నిలబడి సమాజం లో అన్ని వర్గాల లాగా అభివృద్ధి చెందాలి అనే ఒక గొప్ప ఆలోచన తో సీఎం కెసిఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. ఎన్ని ఎండ్లుగ ఎన్ని ప్రభుత్వాలు అధికారం లో ఉన్న దళితుల అభ్యున్నతి కోసం ఆలోచన చేసి దానికి రూప కల్పన చేసి వారి జీవితాలకు ఒక వెలుగు చూపిన ప్రభుత్వం తెరాస ప్రభుత్వం అని అన్నారు. జీతం కి పని చేసే స్థాయి నుండి ఉపాధిని కల్పించే స్థాయి కి దళితులను ఎదిగేలా చేసిన గొప్ప పథకం ఇది అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ లు అధికారం లో ఉన్న ఏ రాష్ట్రం లో అయిన ఇలాంటి పథకం పెట్టరా అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దళిత బంధు కింద మంజూరు అయిన పది లక్షల రూపాయలను సద్వినియోగం చేసుకుని ఆర్దికంగా అభివృద్ధి చెందాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ రవి, ఈ డి ఎస్సీ కార్పొరేషన్ అధికారి లక్ష్మీనారాయణ, బుగ్గారం జెడ్పీటీసీ బాధినేని రాజేందర్, గొల్లపల్లి జెడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్, ఎంపిడిఓ, తహశీల్దార్, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష

### సాధారణ కాన్పుల వల్లనే తల్లి పిల్లల ఆరోగ్యం శ్రేయస్కరం

**జనగామ మే 10 (ప్రజామంటలు):** సాధారణ కాన్పుల వల్లనే తల్లి పిల్లల ఆరోగ్యం పరిస్థితులు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సాధారణ కాన్పుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సి సెక్షన్ తగ్గించాలని సాధారణ కాన్పుల సంఖ్య 40 శాతం తక్కువ కాకుండా పెంచాలన్నారు. రాష్ట్రంలో సాధారణ కాన్పుల సంఖ్య 53% గా నమోదైతే సి సెక్షన్ 47 శాతంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో 60 శాతం గా సాధారణ కాన్పుల సంఖ్య ఉందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో 18 శాతంగా ఉందని సి సెక్షన్ సంఖ్య తగ్గిస్తూ సాధారణ కాన్పుల సంఖ్య 40 శాతానికి పెంచాలన్నారు. పల్లె దవాఖాన స్థాయిలో గర్భిణీ స్త్రీలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని అమ్మఒడి వాహనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్ఎంపీలు ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు సాధారణ కాన్పు సంఖ్య పెంచేందుకు డాక్టర్లు ప్రోత్సహించాలని అన్నారు. సి



సెక్షన్ ( సిజేరియన్) ఆపరేషన్ లు వలన కలిగే నష్టాలను, సాధారణ ప్రసవాలు వలన కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పేందుకు వైద్య సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లోనే సాధారణ కాన్పుల సంఖ్య పెరుగుతున్నదని ప్రైవేట్ డాక్టర్లు గ్రహించాలన్నారు. కాన్పుల విషయంలో 40 శాతం సాధారణ కాన్పు తప్పనిసరిగా జరగాలని ఆ దిశగా వైద్యులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వైద్యాధికారి మహేందర్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ సుగుణాకర్ రాజు, ఉప వైద్యాధికారి సుధీర్ కరుణశ్రీ ప్రైవేటు వైద్యులు రాజమౌళి విజయలక్ష్మి స్వప్న ప్రోగ్రాం అధికారి అశోక్ రాము భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య అవసరాలకు తరలిస్తున్న అక్కపెల్లి చెరువు మట్టి

### కలెక్టర్ రవికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ధర్మపురి మే 10 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం బుద్దేశపల్లె శివారులోని అక్కపెల్లి చెరువులో అక్రమంగా మట్టిని వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని మంగళ వారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ రవికి పిర్యాదు చేశారు. చెరువులో తవ్విన మట్టిని కరీంనగర్, గోదావరిఖని లాంటి ప్రాంతాలకు ఇటుక బట్టీల నిర్వహణకు తరలిస్తున్నారని, మట్టి అక్రమ రవాణాను ఆపాలని కోరారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే స్థానిక తహశీల్దార్ ను విచారణకు ఆదేశించగా, తహశీల్దార్ వెంకటేశ్, తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని చెరువులో పూడిక తీస్తున్న ఒక ఎక్స్‌వేటర్ తోపాటు, 8 టిప్పర్లను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. పట్టుబడిన వాహనాలను మైనింగ్ అధికారులకు అప్పగించనున్నట్లు తహశీల్దార్ వెంకటేశ్ తెలిపారు.



## ప్రజల హృదయాలలో 'జువ్వాడి' కి సుస్థిర స్థానం

### - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ధర్మపురి మే 10 (ప్రజామంటలు):** నీతి నిజాయితీ లకు మారుపేరుగా, సమస్యలపై నిరంతర పోరాట యోధునిగా, అభివృద్ధి కాముకునిగా దివంగత



మహా నేత జువ్వాడి రత్నాకర్ రావు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాడిపత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం దివంగత రత్నాకర్ రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రావు జిల్లా ప్రజలకు చేసిన సేవలను, తమతో గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, రత్నాకర్ రావు తనయులు జువ్వాడి నర్సింగరావు, నవనీత కృష్ణా రావు, చంద్ర శేఖర్ రావు, తెలంగాణ ఫిల్మ్ డేవలెప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రామ మోహన్ రావు, రామచంద్ర రెడ్డి, ధర్మపురి మండల కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. దివంగత నేత జువ్వాడి కి ఘన నివాళు లు అర్పించారు.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు 2వ వర్ధంతి

### - కోరుట్లలో అన్నదానం

**కోరుట్ల మే 09 (ప్రజామంటలు):** మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా కోరుట్లలో మున్సిపల్ కార్మికులకు అన్నదాన కార్యక్రమం




నిర్వహించారు. జువ్వాడి రత్నాకర్ రావు 2వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఆవరణలో కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం ల ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మరియు సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారతీయ వరి పరిశోధనా సంస్థ వారి సౌజన్యంతో రైతులకు వ్యవసాయ సామగ్రి పంపిణీ

**సైదాపూర్ మే 10 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామపంచాయతీ షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కార్యక్రమం కింద భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి భారతీయ వరి పరిశోధనా సంస్థ వారి సౌజన్యంతో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ఎంపిక చేయబడిన 60 మంది రైతులకు వ్యవసాయ సంబంధిత వ్యవసాయంలో




ఉపయోగించే రక్షణ బూట్లు పురుగు మందులు పిచికారీ చేసే డ్రోన్ పిఎస్‌బి యూరియా మరియు ధాన్యాన్ని నిల్వ చేసుకునే మూడు పొరల సంచి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ కొండ గణేష్, మండల వ్యవసాయ అధికారి వైదేహి, కృషి విజ్ఞాన కేంద్రం విభాగ శాస్త్రవేత్త విజయ్, శ్రీవిద్య స్రవంతి, వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్, వంశీ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.




జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ దీక్ష స్వాముల బిక్షకు దాతగా ముందుకు వచ్చిన రామిని హరీష్. గురు స్వామి గడ్డం ఉపేందర్ బిక్ష ప్రధాన దాత రామిని హరీష్ కుటుంబాన్ని ఆశీర్వదించారు. పాల్గొన్నమల్లిగారి రాజు, అక్కలదేవి సింహాద్రి, లింగం ,అశోక్, చంద్రయ్య, శ్యామ్, మురళి.




(ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ధర్మ కంచ జనగామ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్, జనగామ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది విద్యార్థులకు మజ్జిగ పంపిణీ.



కరీంనగర్ పట్టణం 19వ డివిజన్ లో విజయపురి కాలనీలో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్ మున్సిపల్ అధికారులు



అమ్మ ఫౌండేషన్ సహకారంతో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా జనగామ శాఖ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్, బ్లాక్ బెల్ట్ పోర్త్ డాన్ కొయ్యడ రవి నిర్వహిస్తున్న ఉచిత వేసవి కరాటే శిక్షణ విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేసిన బొట్ల సుమతి



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన కోమళ్ల లింగయ్య 65 సం.లు, చేపలు పట్టడానికి గ్రామానికి చెందిన మత్రికుంట చెరువుకు వెళ్ళి చెరువులో పడి మునిగి మృతి. ఫిర్యాదురాలి దరఖాస్తు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ దత్తాద్రి.

## స్నేహితుని 2వ వర్ధంతి, మహా అన్నదానం

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో చిన్ననాటి మిత్రుడు రఘుపతి నాయక్ రోడ్డు ప్రమాదంలో అర్ధాంతరంగా చనిపోవడం జరిగిన సంఘటన మర్చిపోలేని స్నేహితులు వారి జ్ఞాపకార్ధంగా రెండవ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రఘుపతి నాయక్ పేరు మీద మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం అందరిని కదిలించింది. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని రఘుపతి తల్లి చేతులపై ప్రారంభించడంతో అక్కడ ఉన్న స్థానికుల కళ్ళు చేమర్చడం విశేషం. ప్రజలు తండోపతండాలుగా వచ్చి నాయక్ ఫోటో కు నివాళులర్పించి స్నేహితులంటే ఇలా ఉండాలని తెలుపుతు భోజనం చేసి



వెళ్ళారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పన్నీరు కర్ణాకర్ మాట్లాడుతూ.... శ్రీ వాణి స్కూల్ 2002 2003 బ్యాచ్ పదో తరగతి చిన్ననాటి స్నేహితులమని బండి నడిపేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, మన వెనుక కుటుంబ పరిస్థితి ఎలా మారుతుందని ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని, అక్కడికి వచ్చిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయక్ పదవ తరగతి తోటి చిన్ననాటి మిత్రులు పుల్లయ్య, కర్ణాకర్, సంపత్, కృష్ణ ,అశోక్, శేఖర్, సురేష్, రంజిత్, పదవ తరగతి మిత్ర బృందం పాల్గొన్నారు.



జనగామ జిల్లా కేంద్రంలో తీన్మార్ మల్లన్నకు త్రైత శకం 44 తెలుగు క్యాలెండర్ ను త్రైత సిద్ధాంత పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు దివ్య ఆశీస్సులతో అందజేసిన ప్రబోధ సేవాసమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్.




కరీంనగర్ నుండి రుక్మాపూర్ వరకు ఏడున్నర కీలోమీటర్ల బీటీ రోడ్ లేయర్ పనులను మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. పాల్గొన్న మున్సిపల్ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్

# దేవస్థానంలో నవరాత్రి విశేష అర్చనలు

**ధర్మపురి మే 10 (ప్రజామంటలు):** గోదావరి తీరస్త, పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో మంగళ వారం నరసింహ నవరాత్రి ఉత్సవ



వేడుకలలో అంతర్భాగంగా, నాలుగవ రోజున శ్రీ యోగానంద లక్ష్మీ సమేత నరసింహ స్వాముల కు విశేష అర్చనలు గావించారు. ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యాలతో వేద మంత్రాలతో, ఆలయ అర్చకులు, స్థానిక దైవాల అభిషేకార్థం అర్థం గోదావరికి వెళ్లి పవిత్ర నదీ జలాలను తెచ్చారు. దేవస్థానం లోని ప్రధాన దైవాలైన యోగానంద ఉగ్ర లక్ష్మి నరసింహ స్వాములకు, ఉదయం 8:00 గంటల నుండి దేవస్థానం ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, నేరెల్ల శ్రీనివాసాచార్య, రమణాచార్య, నరసింహ మూర్తి, కిరణ్, అరుణ్, వంశీ, విజయ్, ఆస్థాన పండితులు రమేష్ శర్మ, ముత్యాల శర్మ ఆధ్వర్యంలో, రుత్వికులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురుష సూక్త, శ్రీ సూక్త, కల్పోక్త వ్యాస పూర్వక, షోడశోపచార పూజలు, రుద్రాభిషేకం, సామ వేద పారాయణ సహిత అభిషేక పూజలు, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, సర్వతోభద్ర, స్థాపిత దేవత పూజలు, సహస్ర వరుణ కలశ స్థాపన, పంచ ఉపనిషత్తులు యుక్త ప్రత్యేక ఉత్సవ అర్చనలు జరిపారు. అలాగే కరోనా, దుర్భిక్ష నివారణకై, సుదర్శన హెూమం ధన్వం తరి హెూమం ఆయుష్ హెూమం పవమాన సూక్త హెూమం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అవదార యాది ఆరాధన కార్యక్రమాలను విధానం వేదోక్త సంప్ర దాయ రీతిలో నిర్వహించారు. దేవస్థానం ఏ.సి, ఈ.ఓ. సంకటాల శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామయ్య సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## మా 35 వ వార్డులో కనీసం డ్రైన్ చాంబర్లు ఏర్పాటు చేయరా?

### - కౌన్సిలర్, అనుమల్ల జయశ్రీ



**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** 35వ వార్డుకు సంబంధించి డ్రైన్ చాంబర్ల కొరకు మొదటి పట్టణ ప్రగతి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని. అవి అత్యవసరంగా చేయాల్సిన పనులు, కాని, ఇప్పటికి మూడు పట్టణ ప్రగతి కార్యక్రమాలు మున్సిపల్ ద్వారా చేపట్టడం జరిగినప్పటికీ మూడవ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంను తాను బహిస్కరించగా ఎమ్మెల్యే ప్రత్యేకంగా వార్డు కు వచ్చినప్పుడు సమస్యను దృష్టి తీసుకు వెళ్ళగా వెంటనే పరిష్కరించాలని అధికారులకు, చైర్ పర్సన్కు ఆదేశాలు ఇచ్చిన ఏ సమస్య పరిష్కారం జరుగలేదన్నారు . జగిత్యాల పట్టణా భివృద్ధే ద్యేయంగా పనిచేస్తున్న అని చెప్పే చైర్పర్సన్ . ఇప్పటి వరకు ఈ చిన్న సమస్యలను కూడ పరిష్కరించక పోవడానికి కారణం ? మా 35వ వార్డు జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో లేదా ? ఈ సమస్యల గురించి కౌన్సిల్ సమావేశాలలో ప్రస్తావించినా అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళినా, దరఖాస్తులు ఇచ్చిన పరిష్కారం కాలేదన్నారు.మొన్న 15 రోజుల క్రితం వాటర్ పైపు లైను మార్కెట్ ముందర లీక్ అయితే రిపేరు చేసినారు, కానీ నడి రోడ్ లో మట్టి కుప్పలు అలాగే వదిలేసారు. ఇది ఎవరు వచ్చి క్లియర్ చేయాలి ? సారగమ్మ సంది ముందు, బోనగిరి షాప్ ఎదురుగా మోరి తట్టుకున్నది. అనీ ఛాంబర్ తీసి క్లియర్ చేసి ఛాంబర్ పైన బిల్ల పెట్టక దానిలో పడవేయగా అది ఇబ్బందికరంగా మారిన పరిస్థితి. ఇక్కడ మరియు మార్కెట్ ముందు ఉన్నగుంత మరియు మోచి బజార్ మూలమలుపు వద్ద ఉన్న గుంత నడి బొడ్డున ఉన్న మా వార్డు పరిస్థితే. ఈ రకంగా ఉంటే పట్టణ శివారు ప్రాంతాలు ఏరకంగా ఉంటాయో దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. మీడియా ద్వారా విన్నపం ఏంటంటే డ్రైనేజీల మీద కనీసం చాంబర్ ఏర్పాటు చెయాలని కోరారు.

## ఆకతాయిల నుండి మహిళల రక్షణకై "షీ టీమ్స్"

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** ఆకతాయిల నుండి మహిళల రక్షణకె షీ టీమ్స్ పనిచేస్తున్నాయని షీ టీం ఉమెన్ పిసి పూజిత అన్నారు. ఎస్.పి. సింధు శర్మ ఆదేశాలతో శ్రీ వాణి జూనియర్




కళాశాల ఇంటర్ పరీక్షా కేంద్రంలో పరీక్ష అనంతరం షీ టీం బృందం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమెన్ పి.సి. పూజిత మాట్లాడుతూ.... జిల్లా ఎస్పీ ఆదేశాలతో తాము విద్యా సంస్థల ఆవరణలో మఫ్టిలో తిరుగుతూ ఆకతాయిలను ఎప్పటికప్పుడు నియంత్రిస్థామన్నారు. 24 గంటలు షీ టీం బృందం విధుల్లో ఉంటుందని షీ టీమ్కు 040 2785 2246, సెల్ o91 944 070 0906 నెంబర్ కు గాని ఒక్క ఫోన్ కాల్ చేస్తే ఘటనా స్థలానికి చేరుకొని ఆకతాయిలను పట్టుకుంటామని వారిపై చట్టపరమైన కేసు నమోదు చేస్తామని తెలిపారు.

కేసు నమోదు కాబడిన వారు భవిష్యత్తులో విదేశాలకు వెళ్లడానికి కూడా వారి పాస్పోర్ట్ను పరిశీలించడం జరుగుతుందని, ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లయితే అలాంటి వ్యక్తులు భవిష్యత్తులో నష్టపోతారని అన్నారు. షీ టీమ్ కు కంప్లైంట్ ఇచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్ కు తిరిగాల్సిన అవసరం ఉండదని అన్నారు. అవగాహన సమావేశం లో ఎస్సై వెంకట రాజం, ఎ ఎస్ఐ వలిబేగ్ రాజేంద్ర శర్మ, ఎన్ ఎస్. చారి, ఎఎన్ఎం రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# పనులను నాణ్యతతో చేపట్టాలి

**జనగామ మే 10 (ప్రజామంటలు):** మన ఊరు మన బడి కార్య క్రమం కింద పాఠశాల అభివృద్ధికై చేపడుతున్న పనులు నాణ్యతతో



చేపట్టాలని ఎస్సీఈఆర్టీ సంచాలకులు రాధా రెడ్డి ఆదేశించారు. జనగామ మండలంలోని పసర మడ్ల, సిద్దెంకి గ్రామాల్లో పర్యటించి మండల ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న కిచెన్ షెడ్ నిర్మాణ పనులను ఆమె జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఆ యా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్వయంగా సందర్శించి పరిశీలించారు. పనులను ప్రారంభించే ముందుగా ఫోటో తీసి పెట్టుకోవాలని అదే విధంగా పని పూర్తయిన తర్వాత కూడా ఫోటో తీసి అప్లోడ్ చేయాలన్నారు. పాఠశాలలో మిషన్ భగీరథ కనెక్షన్, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటి పలు అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తగినట్లుగా సదుపాయాలు ఉన్నాయని సిద్దంకి ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాసరెడ్డి తెలియజేయడంతో ఆమె సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మండల విద్యాధికారి భగవాన్ పసరమడ్ల సిద్దెంకి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పరశయ్య, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల నూతన అధ్యక్షులుగా నక్క చంద్రమౌళి

**బుగ్గారం మే 10 (ప్రజామంటలు):** తెలంగాణ అంబేద్కర్ సంఘం బుగ్గారం మండల అధ్యక్షులుగా నక్క చంద్రమౌళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో తెలంగాణ అంబేద్కర్ సంఘం బుగ్గారం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుగ్గారం మండల అధ్యక్షులుగా నక్క చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గరిసె కాంతయ్య, దొనకొండ గంగయ్య, ప్రధాన కార్యదర్శి చిర్ర లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి దూడ నవీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుందూరు వంశీ, కోశాధికారిగా నక్క సాగర్ లను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు అరెల్లి లక్ష్మీ రాజం, ప్రధాన కార్యదర్శి పూడూరు శోభన్ లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్ , గోపాల భూషన్ రావు, సంఘ నాయకులు దూడ అజయ్, నక్క శంకర్, నక్క రాజేందర్, గణేష్, పోచమల్లు ,రాయలింగు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘ మండల నూతన అధ్యక్షులుగా నక్క చంద్రమౌళి తో పాటు ఎన్నికైన కార్యవర్గానికి తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులైన బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, విడిసి కార్యవర్గం సుంకం ప్రశాంత్, పెద్దనవేని రాగన్న, పెద్దనవేని శంకరయ్య, ఆనందము, రాజు, గంగారెడ్డి, మల్లేశం, రాజన్న, అశోక్, స్వామి, నర్సయ్య, రవి, నగేష్, శంకర్, స్వామి, రాము, తదితరులు అభినందనలు తెలిపారు.

# పూర్తి అధ్వాన్నంగా మారిన బోయిగూడ రోడ్డు

### ఇబ్బందులు పడుతున్న జనాలు



**సికింద్రాబాద్ మే 10 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ గొల్ల కొమరయ్య కాలనీ మెయిన్ రోడ్డు కంకర తేలి పూర్తి అధ్వాన్నంగా మారడంతో ప్రయాణీకులు నరక యాతన అనుభవిస్తున్నారు. కొన్ని నెలల క్రితం కొత్త రోడ్డు వేయడానికై పాత రోడ్డును తవ్వి పనులు చేపట్టిన సంబంధిత అధికారులు, ఇప్పటివరకు నూతన రోడ్డు వేయక పోవడంతో జనాలు ఈ రోడ్డుపై వెళ్ళడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అధికారులు తమ నిర్లక్ష్యాన్ని వీడి కొత్త రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి, తమ కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.



## దుమ్ము, ధూళితో ప్రజలు నానా యాతన

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద చెలరేగుతున్న దుమ్ము, దూళితో ప్రజలు నానా యాతన పడుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నిరేత్తినట్లుగా ఉంటున్నరన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి గుంతలుగా ఏర్పడిన రోడ్డుపై మట్టిని పోసి తాత్కాలికంగా గుంతలు లేకుండా చేస్తున్నారే తప్ప సిమెంట్ తో కంకర కలిపి ఆ గుంతలను చేయకపోవడం వాహనాలు రాకపోకలతో దుమ్ము, ధూళి బీభత్సంగా చెలరేగుతూ ఉంది. దరిదాపుల్లో ఉన్న షాప్ యజమానులకు బాటసారులకు అత్యధిక దుమ్ముతో అనేక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషిమాత గుడికి వచ్చే భక్తులు దుమ్ము సతమతమౌతున్నారని వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టిని తీసి సిమెంట్తో కాని డాంబర్ రోడ్డు కానీ వెంటనే వేయ్యాలని, స్థానిక వార్డ్ కౌన్సిలర్ చోరవ తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని షాప్ యజమానులు సంతోష్ మాత స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు రంగ నరసింహారావు, కాసుల శ్రీనివాస్, కీర్తి నర్సయ్య, వంశీకృష్ణ, నారాయణ , కొమురయ్య తిరుమల కోరుతున్నారు.




ఈనెల 15న జరగబోయే ఎస్.ఎఫ్.ఐ. జనగామ జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి బోడ నరేందర్. పాల్గొన్న ఉపాధ్యక్షుడు దడిగే సందీప్, నాయకులు సాకేత్ రెడ్డి, రమేష్, గణేష్

## ఎమ్మెల్యే ను కలిసిన టీయూడబ్ల్యూజె నూతన కార్యవర్గము

**జగిత్యాల మే 10 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ ఎన్నికల్లో గెలుపొందిన ప్రధాన కార్యదర్శి మోరపెల్లి ప్రదీప్,



ఉపాధ్యక్షులు గడ్డల హరి కృష్ణ, కోశాధికారిగా మంద శ్రావణ్ కుమార్ గౌడ్ గెలుపొంది జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవగా గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. సభ్యులు చింత లక్ష్మణ్, చింతా నరేష్, రాజిరెడ్డి , శ్రీనివాస్, నరహరి తదితరులు ఉన్నారు.



## జర్నలిస్టు తీన్మార్ మల్లన్న అరెస్టు

### కాంగ్రెస్ పార్టీ దర్నా

**జనగామ మే 10 (ప్రజామంటలు):** జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను అక్రమంగా అరెస్ట్ చేసి లింగాల ఘణపురం పోలీసు స్టేషన్ కు తరలించారని తెలిసి వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ శ్రేణులు. వారిని కలవనీయకుండా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డు మీద ధర్నా నిర్వహించారు. తీన్మార్ మల్లన్న ను కలవడానికి వెళ్లిన నాయకులు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జిల్లా నాయకులు పట్టూరి శ్రీనివాస్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజిద్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, లింగాలఘనపురం నాయకులు.

